ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## కూరగాయల సాగుకు ప్రోత్సాహం

హైదరాబాద్,నవంబర్15 రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది.

SUNDAY 16TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 226 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 16 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 226 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# అనుకోకుండా జరిగిన ప్రమాదమే

- నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు
- జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి
- ప్రమాదంపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హెూంశాఖ

శ్రీనగర్,నవంబర్15(అక్షరం న్యూస్)

శ్రీనగర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన భారీ పేలుడు ఉగ్రవాదుల దాడి కాదని.. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగిందని జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ విస్ఫోటనం సంభవించిందని.. ఈ ఘటనలో తొమ్మిది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారని తెలిపారు. మరోవైపు పీపుల్స్-యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. కానీ డీజీపీ మాత్రం ఇది అబద్ధం అని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుతీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇప్పటి



వరకు తొమ్మిది మంది మరణించగా.. 29 మంది గాయపడ్డారు. భారీ పేలుడు కారణంగా ఈ ఘటన వెనుక ఉగ్ర కుట్ర ఉండవచ్చు అనే ఊహాగానాలు వ్యాపించాయి. అయితే ఈ ఊహాగానాలను జమ్మూ కాశ్మీర్ డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) నలిన్ ప్రభావత్ పూర్తిగా తోసిపుచ్చారు. డీజీపీ నలిన్ ప్రభావత్ మీడియాతో మాట్లాడుతూ.. "ఈ పేలుడు ఉగ్రవాదులు చేసిన దాడి కాదు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగింది" అని స్పష్టం చేశారు. పేలుడుకు

మిగతా 2వ పేజిలో..



## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

హైదరాబాద్,నవంబర్14(అక్షరం న్యూస్)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్? ఎమ్మెల్యే నవీన్ ?యాదవ్? రాహుల్? గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్? యాదవ్?కు రాహుల్? గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్? గౌడ్?, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్?? తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

మిగతా 2వ పేజిలో..

## ఐరాసాలో సంస్కరణలు చేయాలి

- మరింత పారదర్శకంగా పని చేయాలి
- ఐరాసా భారత రాయబారి పర్వతనేని హరీశ్
- ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి
- 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు?

న్యూఢిల్లీ, నవంబర్ 15(అక్షరం న్యూస్)



ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హెూదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి ఛైర్ హెూదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతామండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హెూదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు

మిగతా 2వ పేజిలో..

## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

- బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు
- అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
- కుల రాజకీయాలను తిరస్కరించింది
- సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

నర్మదా, నవంబర్15(అక్షరం న్యూస్)

వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో



మిగతా 2వ పేజిలో..

## పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

హైదరాబాద్,నవంబర్15(అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు రూ. 2.51 లక్షలు మేర లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, 289 రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లోనే ఉండిపోయినట్లు గుర్తించారు. అధికారుల అనుమతి లేకుండానే 19 మంది ప్రైవేటు వ్యక్తులు, అలాగే 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించారు. పలు కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని కూడా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా

మిగతా 2వ పేజిలో..

## బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్'

ఎస్ఐఆర్ పేరుతో ఓట్లు తొలగింపు

కాంగ్రెస్ సంచలన ఆరోపణలు

2వ పేజిలో..

## అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

- సినీ నటుడు రానా దగ్గుబాటి వెల్లడి
- బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో సిట్ విచారణ

హైదరాబాద్,నవంబర్14అక్షరం న్యూస్)

హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో సినీ నటుడు రానా దగ్గుబాటి సిట్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేసింది. ఇవాళ సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం వచ్చారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారులు ప్రశ్నించారు.బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో రానాను దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారులు పలు కోణాల్లో ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. అనుమతి ఉన్న యాప్ అని తెలిశాకే ప్రచారం చేశానట్లు రానా అధికారులకు చెప్పినట్లు తెలిపారు. ఆ యాప్




మిగతా 2వ పేజిలో..

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్
- సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్

హైదరాబాద్,నవంబర్14 అక్షరం న్యూస్)

తెలంగాణ హైకోర్టు వెబ్?సైట్?ను సైబర్? నేరగాళ్లు హ్యాక్? చేశారు. ఆర్డర్? కాపీలు డౌన్?లోడ్? చేస్తుండగా ఆన్?లైన్? బెట్టింగ్? సైట్? తెరచుకుంది.



వెబ్?సైట్? హ్యాకింగ్?పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు? ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్? ఫైల్స్?కు బదులుగా బీడీజీ స్లాట్? బెట్టింగ్? సైట్? వస్తోందని ఫిర్యాదులో

మిగతా 2వ పేజిలో..

# నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

> మొదటి పేజి తరువాయి

సంబంధించిన పరిస్థితులను, దర్యాప్తు వివరాలను ఆయన మీడియాకు వివరించారు.నౌగామ్ పోలీస్ స్టేషన్‌లోని అధికారులు ఇటీవల హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఛేదించిన ఉగ్ర మాడ్యూల్‌కు సంబంధించిన కీలకమైన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో ఉన్న ఈ పేలుడు పదార్థాల నుంచి ఫోరెన్సిక్ పరీక్షల కోసం శాంపిల్స్ (నమూనాలు) తీస్తున్న సమయంలోనే ఊహించని విధంగా భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ప్రమాదంలో పోలీస్ స్టేషన్ భవనం దెబ్బతినడమే కాకుండా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, ఫోరెన్సిక్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే.. చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు అనుభవించినట్లు స్థానికులు తెలిపారు. అంతేకాకుండా పేలుడు ధాటికి శిథిలాలు, శరీర భాగాలు వందల మీటర్ల దూరం వరకు ఎగిరి పడ్డాయి.నౌగామ్ ఘటన ప్రమాదమే అని అధికారులు భావిస్తుండగా.. పీపుల్స్-యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. ఈ పీఏఎఫ్ఎఫ్ సంస్థ.. పాకిస్థాన్ ఆధారిత ఉగ్ర సంస్థ జైష్-ఎ-మహ్మద్‌కు అనుబంధంగా పని చేస్తుందని భద్రతా సంస్థలు గుర్తించాయి. అయితే డీజీపీ నలిన్ ప్రభావత్ ఈ ఉగ్ర సంస్థ చేసిన ప్రకటనను ఖండించారు. వారు కేవలం గందరగోళం సృష్టించడానికి, భయాందోళనలు రేకెత్తించడానికి మాత్రమే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తమ దర్యాప్తులో స్పష్టంగా ఇది సాంకేతిక కారణాల వల్ల జరిగిన ప్రమాదంగా తేలిందని ఆయన బలంగా చెప్పారు. ప్రస్తుతం గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. ఉగ్ర కుట్ర కోణంలోనూ దర్యాప్తు చేసినప్పటికీ.. ఈ పేలుడు ప్రమాద వశాత్తే జరిగినట్లు తేలిందని వెల్లడించారు. పేలుడుపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ శనివారం స్పందించింది. ఈ పేలుడు ధాటికి 9మంది మరణించగా, 32మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. ఈ ఘటనలో ఉగ్రకోణం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎంహెచ్ఏ వివరణ ఇచ్చింది. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, దీనిపై ఊహాగానాలు అనవసరమని కేంద్ర హోం మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ లోఖండే స్పష్టం చేశారు.హరియాణాలోని టెర్రర్? మాడ్యూల్?పై దర్యాప్తు చేస్తున్న సమయంలో భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు, రసాయనాల నిల్వలను స్వాధీనం చేసుకున్నాం. వాటిని శ్రీనగర్? శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్? స్టేషన్ ప్రాంగణంలోని బహిరంగ ప్రదేశంలో భద్రంగా ఉంచాం. తరువాత వాటిని ప్రామాణిక, నిర్దేశిత విధానంలో ఫోరెన్సిక్, రసాయన పరీక్షకు పంపాం. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు ఉండడం వల్ల గత రెండు రోజులుగా ఈ ప్రక్రియ నిరంతరంగా జరుగుతూనే ఉంది. అయితే ఆ పేలుడు పదార్థాలు చాలా సున్నితమైనవి కావడం వల్ల, నిపుణుల పర్యవేక్షణలో వాటిని జాగ్రత్తగా నిర్వహిస్తున్నాం. అయితే నవంబర్? 14 రాత్రి 11.20 గంటల సమయంలో ప్రమాదవశాత్తు భారీ పేలుడు సంభవించింది.

ఈ దురదృష్టకరమైన ఘటనలో 9 మంది ప్రాణాలు కోల్పోగా, 27 మంది పోలీసు సిబ్బంది, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ తీవ్రంగా దెబ్బతింది. చుట్టుపక్కల ఉన్న కొన్ని భవనాలు కూడా దెబ్బతిన్నాయి. పేలుడుకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. దీనిపై ఊహాగానాలు అనవసరమని అన్నారు. ఇంతకు ముందు జమ్మూకశ్మీర్? పోలీస్ చీఫ్? నళిన్ ప్రభాత్? మాట్లాడుతూ, నౌగామ్ పోలీస్ స్టేషన్?లో జరిగిన పేలుడు ప్రమాదవశాత్తు జరిగిందని, ఎలాంటి ఉగ్రదాడి జరగలేదని పేర్కొనడం గమనార్హం.ఇటీవలే దిల్లీలో ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13 మంది మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రధాన కారణం వైట్?కాలర్ టెర్రరిస్ట్ డాక్టర్ ఉమర్ మహ్మద్. వాస్తవానికి ఈ పేలుడుకు ముందే జమ్ముకశ్మీర్? పోలీసులు భారీ ఉగ్ర కుట్రను ఛేదించారు. హరియాణాలోని ఫరీదాబాద్? నుంచి అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్?తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. హరియాణాలోని ఫరీదాబాద్?లో డా.ముజమ్మిల్, డా.అదీల్?ను అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారికి కారు ఇచ్చిన పుల్వామాకు చెందిన డాక్టర్ ఉమర్ మహ్మద్ భయపడ్డాడు. దీనితో అతడు ఎర్రకోట సమీపంలో కారుతో వచ్చి భారీ పేలుడు జరిపినట్లు పోలీసు వర్గాలు గుర్తించాయి. డీఎన్?ఏ టెస్ట్?లో ఉమర్? ఆ పేలుడులో మరణించినట్లు నిర్ధరణ కూడా అయ్యింది. ఈ కేసుపై ఇంకా దర్యాప్తు కొనసాగుతున్న వేళ, జమ్మూకశ్మీర్?లో ఈ పేలుడు జరగడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.

# బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్'

పాట్నా, నవంబర్15 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏ ఘన విజయం సాధించిన వేళ కేరళ కాంగ్రెస్ సంచలన వ్యాఖ్యలు చేసింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 128 నియోజకవర్గాల్లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపించింది. ఎన్?డీఏ గెలిచిన 202 అసెంబ్లీ నియోజకవర్గాల్లో, 128 స్థానాల్లో విజయం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) చేపట్టిన సమయంలో తొలగించిన ఓట్లు తర్వాత వచ్చిందని విమర్శించింది. ఓట్ల తొలగింపు డేటాను విశ్లేషించి, ప్రతి నియోజకవర్గంలోని గెలుపు మార్జిన్?తో పోల్చిన అనంతరం కాంగ్రెస్ ఈ ఆరోపణలు చేసింది.ఎస్ఐఆర్ నిర్వహించి కేంద్ర ఎన్నికల సంఘం నిజమైన ఓటర్లను ఏకపక్షంగా తొలగించిందని కాంగ్రెస్ ఆరోపించింది. "బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది. ఎన్ డీఏ గెలిచిన 202 స్థానాల్లో 128 సీట్లు ఎస్ఐఆర్-ఆధారిత ఓట్ల తొలగింపుల ద్వారా గెలిచింది. సుప్రీంకోర్టు ఆదేశించిన తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల తొలగింపు డేటాను మేము విశ్లేషించాం. ప్రతి నియోజకవర్గంలోని గెలుపు మార్జిన్ తో పోల్చాం. అప్పుడు తేడా స్పష్టంగా తెలిసింది. నిజమైన, జీవించి ఉన్న ఓటర్లను ఎస్ఐఆర్ కింద ఏకపక్షంగా తొలగించారు." అని కేరళ కాంగ్రెస్ ఎక్స్?లో పోస్ట్ చేసింది.ఈసీ విడుదల చేసిన డేటా సెట్?లో ఒక్క అక్రమ వలసదారుడు కూడా కనిపించలేదని హస్తం పార్టీ తెలిపింది. ఎస్ఐఆర్ పేరుతో ఎన్?డీఏ పేద, బడుగు, బలహీన వర్గాల ఓటర్లను తొలగించిందని ఆరోపించింది. ఎస్ఐఆర్ చేపట్టి బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్ నుంచి వచ్చిన అక్రమ వలసదారులను గుర్తించి ఓటర్ జాబితా నుంచి తొలగించాల్సి ఉందని పేర్కొంది. కానీ ఎన్నికల సంఘం విడుదల చేసిన మొత్తం డేటా సెట్ లో ఒక్క అక్రమ వలసదారుడు కూడా లేరని స్పష్టం చేసింది. భారత్ ప్రజాస్వామ్యానికి తల్లి అని ప్రధాని మోదీ గతంలో చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఉదహరించింది. బీజేపీ గేమ్ ప్లాన్?ను ప్రజలు గ్రహించాల్సిన అవసరం ఉందని, లేదంటే భారతీయ జనతా పార్టీ ప్రతి పౌరుడిని ఓటరు జాబితా నుంచి తొలగిస్తుందని ఎద్దేవా చేసింది."నిజానికి జరిగింది ఎస్ఐఆర్ పేరుతో ఎన్?డీఏ పాలనలో బాధపడుతున్న పేద, దుర్బల ఓటర్లను తొలగించడానికి జరిగిన ఒక పెద్ద ప్రక్షాళన. పేదలను ఓటర్ జాబితా నుంచి తొలగించి, ఓట్లు వేయకుండా అడ్డుకున్నారు. ఆ తర్వాత దశలవారీగా ఎన్నికలు నిర్వహించారు. అసలైన ఓటర్ల స్థానంలో డమ్మీ బ్రెజిలియన్లను ఓటర్ జాబితాలో చేర్చుతారు. వారి తరపున ఓటు వేస్తారు. అలాగే ఎప్పటికీ ఎన్నికలలో బీజేపీ గెలుస్తూనే ఉంటుంది" అని కేరళ కాంగ్రెస్ విమర్శించింది.మరోవైపు ఈవీఎంలు, ఈసీపై మహాగట్ బంధన్ ఆరోపణలు గుప్పించడంపై ఎల్జేపీ(రామ్ విలాస్) పార్టీ అధినేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ మండిపడ్డారు. వారు తమ తప్పులను సమీక్షించుకోవడానికి సమయం కేటాయిస్తే మంచిదని ఎద్దేవా చేశారు. "మహాగట్ బంధన్ నాయకులు ప్రతి విషయంలోనూ తప్పులు వెతుకున్నారు. ఈవీఎం, ఈసీ అధికారులను నిందిస్తున్నారు. తప్పులు వెతకడానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. కాంగ్రెస్, ఆర్జేడీ తమ తప్పులను ఆత్మపరిశీలన చేసుకోవడం కోసం ఎక్కువ సమయం కేటాయిస్తే ఎన్నికల్లో మెరుగైన ఫలితాలను సాధించే అవకాశం ఉంది. పరిమితికి మించి వ్యక్తిగత వ్యాఖ్యలను ఏ బీహారీ కూడా సహించరు. దీని వల్ల మహాగట్ బంధన్ పదే పదే ఓటములను చవిచూస్తోంది" అని చిరాగ్ వ్యాఖ్యానించారు. కాగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏ విజయకేతనం ఎగురవేసింది. 202 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ 89, జేడీయూ 85, చిరాగ్ పాసవాన్ పార్టీ 19, ఆర్ఎల్ఎం 4, హెచ్ఏఎం 5 సీట్లు గెలిచాయి. విపక్ష కూటమి 34 స్థానాలకే పరిమితమైంది. జంగిల్ రాజ్ నాటి చీకటి రోజులను గుర్తుచేసుకున్న ప్రజలు ఆర్జేడీ నేతృత్వంలోని మహాగట్ బంధన్ ను తిరస్కరించారు. ఆర్జేడీ 25 , కాంగ్రెస్ 6, లెఫ్ట్ పార్టీలు 3 స్థానాల్లో గెలిచాయి. ఎంఐఎం ఐదింట్లో పాగా వేసింది.

## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

> మొదటి పేజి తరువాయి

వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీళ్లైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

## పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

> మొదటి పేజి తరువాయి

13 మంది సబ్ రిజిస్ట్రార్ అధికారుల నివాసాల్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వారి ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## ఐరాసాలో సంస్కరణలు చేయాలి

> మొదటి పేజి తరువాయి

ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండ్టే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు."ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. సమర్థమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు."భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి.

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

> మొదటి పేజి తరువాయి

పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్?లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్? చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

## అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

> మొదటి పేజి తరువాయి

గురించి తన న్యాయ బృందం విచారణ చేసిందని వెల్లడించారు. దీనిపై సీఐడీ అధికారులకు పూర్తిగా వివరించినట్లు పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రముఖ సినీతారలు, సెలబ్రిటీలు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు పోలీస్?స్టేషన్?లలో కేసులు నమోదయ్యాయి. దీంతో వాటి విచారణకు తెలంగాణ సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్ దేవరకొండతో పాటు సినీ నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, విష్ణుప్రియ, సిరి హనుమంత్ సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రెటీలను సిట్ అధికారులు విచారణ చేశారు. అందులో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌ను సిట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

## 141 స్థానాల్లో పోటీచేసి 25 సీట్లే గెలిచిన లాలూ పార్టీ



సీమాంచల్,నవంబర్14 బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల వైచిత్రం గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈసారి సీట్ల రేసులో ఏకైక అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. కానీ ఓట్ల రేసులో నంబర్ 1 స్థానంలో ప్రతిపక్ష ఆర్‌జేడీ నిలవడం గమనార్హం. అత్యధికంగా 89 సీట్లను సాధించిన బీజేపీకి 20.8 శాతం ఓట్లే పడగా, 25 సీట్లకు పరిమితమైన ఆర్‌జేడీకి ఏకంగా 23 శాతం ఓట్లు పడ్డాయి. 2020 ఎన్నికల్లోనూ దాదాపు ఇంతే శాతం ఓట్లను లాలూ పార్టీ పొందింది. ఓట్ల శాతం చెక్కుచెదరనప్పటికీ, సీట్ల సంఖ్య భారీగా తగ్గిపోవడం అనేది ఆర్‌జేడీకి ఆందోళన కలిగించే అంశం. మొత్తం మీద బిహార్ అధికార పీఠం కోసం జరిగిన పోరులో మరోసారి లాలూ-తేజస్విలను దురదృష్టమే వెంటాడింది. విపక్ష మహా ఘట్బంధన్ కూటమికి పెద్ద దిక్కు ఆర్‌జేడీ. ఈసారి ఆ పార్టీ 143 సీట్లలో పోటీ చేయగా, 25 సీట్లనే గెలుచుకోగలిగింది. రాష్ట్రంలో 23 శాతం ఓట్లను ఆర్‌జేడీ పొందింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ 144 స్థానాల్లో పోటీచేసి, 75 సీట్లను కైవసం చేసుకుంది. ఆనాడు ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన ఆర్‌జేడీకి 23.11 శాతం ఓట్లు పడ్డాయి. ఈ లెక్కన గత ఎన్నికల కంటే ఈసారి లాలూ పార్టీకి ఓట్లు కొంతమేర తగ్గాయి. అయినప్పటికీ ఓట్ల వాటాలో నంబర్ 1 స్థానంలోనే నిలవడం విశేషం. ఓట్ల వాటా పెద్దగా చెక్కు చెదరనప్పటికీ, సీట్ల సంఖ్య 75 నుంచి 25కు తగ్గిపోవడం అనే అంశం ఆర్‌జేడీ వర్గాలను తీవ్ర నిరాశకు గురిచేసింది. 2010 అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ పార్టీకి ఇంతకంటే దారుణంగా 22 సీట్లే వచ్చాయి. మళ్లీ ఈసారి అంతటి కనిష్ఠ స్థాయికి సీట్లు తగ్గిపోవడం లాలూ-తేజస్విలను షాక్‌లోకి నెట్టేసింది. కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో పోటీ చేసి దాదాపు 43 లక్షల ఓట్లను పొందింది. హస్తం పార్టీ గత ఎన్నికల్లో 19 సీట్లను సాధించగా, ఈసారి 6 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్‌కు 2010 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతకంటే అధ్వానంగా 4 సీట్లే వచ్చాయి.ఈ ఎన్నికల్లో ఆర్‌జేడీకి 1.15 కోట్ల ఓట్లు పడ్డాయి. బీజేపీకి దాదాపు 1 కోటి ఓట్లు పడ్డాయి. బీజేపీ కంటే ఆర్‌జేడీకి 15 లక్షల ఓట్లు ఎక్కువగా వచ్చాయి. బీజేపీకి అత్యధికంగా 89 అసెంబ్లీ సీట్లు వచ్చినా, ఆర్‌జేడీ కంటే తక్కువ ఓట్లు ఎందుకు పడ్డాయి ? అంటే, బీజేపీ 101 స్థానాల్లోనే పోటీచేయగా, ఆర్‌జేడీ 143 సీట్లలో పోటీ చేసింది. బీజేపీ కంటే 42 ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడంతో ఆర్‌జేడీ సాధించిన ఓట్ల సంఖ్య పెరిగింది. బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డీఏ కూటమి 202 సీట్లు సాధించింది. ఇది నాలుగింట మూడు వంతుల మెజారిటీ. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి 200 మార్కును దాటడం ఇది రెండోసారి. 2010 ఎన్నికల్లో ఏకంగా 206 సీట్లను సాధించిన రికార్డు దానికి ఉంది. ఈ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ ఐదు స్థానాలను, బహుజన్ సమాజ్ పార్టీ ఒక స్థానాన్ని గెల్చుకున్నాయి. ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ విస్తృత ప్రచారం చేసినప్పటికీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది.లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్ ఎన్నికల ఫలితాలను తిరస్కరించారు. ఎన్నికల్లో ప్రారంభం నుంచి తమకు అన్యాయమే జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని వెల్లడించారు.బిహార్ ఎన్నికల ఫలితాలు ఇలా ఎందుకొచ్చాయో తెలుసుకునేందుకు లోతుగా అధ్యయనం చేస్తామని కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలిపారు. దీని వెనుక దాగిన అసలు కారణాలను తెలుసుకొని తీరుతామన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో బేకరీలో భారీ అగ్నిప్రమాదం





కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 15/అక్షరం న్యూస్:
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని, కొత్తపల్లిలో మడిపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న 'చెర్రీ బేకరీ' లో శుక్రవారం రోజున రాత్రి సుమారు 11 గంటల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో ఐదేళ్లుగా బేకరీని నిర్వహిస్తున్న యజమాని చంద్రమౌళి రాత్రి దుకాణాన్ని మూసివేసి, జమ్మికుంటలోని దుర్గా కాలనీలో ఉన్న తన ఇంటికి వెళ్లారు. ఇంతలోనే, మంటలు చెలరేగడాన్ని గమనించిన పరిసర ప్రాంతాల ప్రజలు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక అధికారులు త్వరితగతిన స్పందించి, మంటలను అదుపులోకి తీసుకురావడంతో బేకరీ చుట్టూ ఉన్న నివాస గృహాలకు పెను ప్రమాదం తప్పింది. అయితే, ఈ ప్రమాదంలో బేకరీలోని సామగ్రి, ఇతర వస్తువులు కాలిపోయి, సుమారు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగినట్లుగా ప్రాథమికంగా అంచనా వేశారు. బేకరీ తప్ప వేరే జీవన ఉపాధి లేదని షార్ట్ సర్క్యూట్ కారణంగా బేకరీ మొత్తం దగ్ధమైందని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని యజమాని చంద్రమౌళి కోరారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు రైతులు ఎవరు కూడా పత్తిని తీసుకురావద్దు

- రాష్ట్ర జిన్నింగ్ మిల్ అసోసియేషన్ పిలుపుమేరకు కొనుగోలు నిలిపివేత
- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్. పుల్లూరి స్వప్న సదానందం



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 15/అక్షరం న్యూస్:
భారత పత్తి సంస్థ (సి .సి .ఐ) వారు ఎల్ - ఎల్ -2 విధానాల పేరుట పేరిట జిన్నింగ్ మిల్లులను స్లాట్ బుకింగ్ పేరిట రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నందున తక్షణమే ఎల్ వన్ ఎల్ టు విధానాలను ఎత్తివేసి అన్ని జింగిల్ మిల్లులకు ఒకే విధానము కిందకు తీసుకురావాలని స్టార్ట్ బుకింగ్ విధానాన్ని ఎత్తివేయాలని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ రాష్ట్ర జిన్నింగ్ మిల్ మిల్లుల అసోసియేషన్ వారు రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ కూడా ఎలాంటి చర్యలు చేపట్టినందున తెలంగాణ రాష్ట్ర జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ వారు తేదీ (17 -11 -2025) సోమవారం నుండి అన్ని జిన్నింగ్ మిల్లుల వద్ద సీసీఐ కొనుగోళ్లతో పాటు ప్రైవేట్ కొనుగోలు కూడా నిలిపివేస్తామని వ్యవసాయ కమిటీ చైర్పర్సన్ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి కి వినతి పత్రం సమర్పించారు. రైతు సోదరులు గమనించి రైతులు ఎవరు కూడా పత్తిని మార్కెట్ యార్డ్ కు తీసుకురావద్దని, కాపాస్ కిసాన్ మొబైల్ యాప్ నందు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకొని ఉంటే వారు కూడా పత్తి అమ్మకానికి జిన్నింగ్ మిల్లులకు, వ్యవసాయ మార్కెట్ కు రైతులు ఎవరు కూడా పత్తిని తీసుకురావద్దని మార్కెట్ చైర్పర్సన్ స్వప్న సదానందం తెలిపారు. మళ్లీ సిసిఐ కొనుగోలు ప్రారంభమైన వెంటనే ప్రకటన ద్వారా మీకు తెలియజేస్తామని చైర్పర్సన్ తెలిపారు.

## ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రక్కన రోడ్లను అక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

- జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 15/అక్షరం న్యూస్ :
జమ్మికుంట మునిసిపాలిటి పరిదిలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద ఇరు వైపులా షాపు యజమానులు ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండ వ్యాపారం నిర్వహించుకోవాలని ఇబ్బంది కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం కమీషనర్ మహమ్మద్ అయాజ్ బ్రిడ్జి క్రింద ఇరు వైపుల రోడ్ ప్రక్కన గల షాపులను, బ్రిడ్జ్ క్రింద పర్యవేక్షించారు. మునిసిపల్ ఇంజనీర్ కు , సానిటరీ ఇనస్పెక్టర్, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి షాపు యజమానులు ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా ప్రతి రోజు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, సానిటరి ఇన్స్పెక్టర్ మహేష్ , సదానందం, టిపిబివో దీపిక, టౌన్ ప్లానింగ్ సిబ్బంది మాధవ్, రామరాజులతో పాటు పారిశుధ్య జవానులు పలువురు పాల్గొన్నారు.

## పదవ,ఇంటర్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 15/అక్షరం న్యూస్:
హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు జమ్మికుంట మండలంలోని 8 జిల్లా పరిషత్ హై స్కూల్స్,కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లలో పదవ తరగతి చదువుతున్న 227 మంది విద్యార్థులకు, ఇంటర్మీడియట్ చదువుతున్న 160 మంది విద్యార్థులకు మొత్తము 387 పరీక్ష ప్యాడులను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ప్రిన్సిపాల్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్ లచ్చయ్య, ప్రధానోపాధ్యాయులు బి సురేష్ బాబు, డి సుధాకర్ అధ్యాపకులు డి శంకర్, ఆర్ ఉపేందర్,బి నవీన్,బి తిరుపతి,సిహెచ్ రాధా బుచ్చిరాములు, టి రవీందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోనస్ ఇవ్వకుండ రైతులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావులి
- రైతులకు రభి పంట బోనస్ వెంటనే ఇవ్వాలిలి



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 15/అక్షరం న్యూస్:
రైతులు పండించిన ప్రతి గింజను (వడ్లను) రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి గత రబీ సీజన్ లో రైతుల వద్ద వడ్లను కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు బోనస్ ఇవ్వకుండ రైతులను మోసం చేసిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఆరోపించారు. మళ్ళీ రబీ సీజన్ ప్రారంభం అవుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అప్పటి బోనస్ డబ్బుల గురించి మాట్లాడకపోవడం దుర్మార్గమని సంపత్ రావు మండిపడ్డారు. బహిరంగ మార్కెట్ లో ఎక్కువ ధర వున్నప్పటికీ 500 రూపాయల బోనస్ వస్తుందని చెప్పి రైతులు ప్రభుత్వానికి అమ్ముకున్నారని, కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని సంపత్ రావు తీవ్రంగా ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని చెప్పి 50 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని,రైతులకు సరైన సమయంలో ఎరువులను సరఫరా చేయడంలో విఫలమయ్యారని చురకంటించారు రైతు ప్రభుత్వం మాది అని చెప్పుకునే రేవంత్ రెడ్డి వీటిపైన స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. రైతు ప్రభుత్వం అంటే రైతులను మోసం చేయడమేనా అని సంపత్ రావు ప్రశ్నించారు.వెంటనే గత రబీ పంటకు సంబంధించిన బోనస్ డబ్బులను రైతులకు ఇవ్వాలని,లేనట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని సంపత్ రావు హెచ్చరించారు.

## వాక్సినేషన్ సరైన సమయంలో పిల్లలకు అందిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.




హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ. డాక్టర్ చందు.

కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 15/అక్షరం న్యూస్:
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆరోగ్య ఒక ఉప కేంద్రం పరిధిలో గల దుర్గ కాలనీ అంగన్వాడి సెంటర్లో నిర్వహిస్తున్న ఇమ్యూనైజేషన్(యుఐపి) కార్యక్రమాన్ని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ. డాక్టర్ చందు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు మాట్లాడుతూ పిల్లలకు వ్యాక్సినేషన్ సరైన షెడ్యూల్ ప్రకారం సరైన సమయంలో పిల్లలకు ఇవ్వడం ద్వారా వ్యాధి నిర్గత శక్తి అనారోగ్యం దరిచేరకుండా ఉంటుందని తల్లిదండ్రులకు సూచించారు. వ్యాక్సినేషన్ జరుగుతున్న తీరును రికార్డులను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలోని సమ్, మామ్ చిల్డ్రన్స్ ను పరిశీలించి వయసుకు తగ్గ బరువు ఎత్తు ఉండేలా చూసుకోవాలని మంచి పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ కేంద్రం టీచర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి. డాక్టర్ మహెూన్నత పటేల్ , హెల్త్ హెడ్యూటర్ మోహన్ రెడ్డి, ఏఎన్ఎంలు మంజుల, రజిత అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్నివెంటనే కొనుగోలుచేయాలి

- ఎమ్మెల్యే: మదన్మోహన్ రావు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్15/ అక్షరంన్యూస్: తడిసిన ధాన్యాన్ని రైతుల నుండివెంటనే కొనుగోలు చేయాలని రైతు లకు ఎలాంటిఇబ్బందులుతలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే మదన్మోహన్ రావు అ ధికారులను ఆదేశించారు ఎల్లారెడ్డి నియో జకవర్గంలోని వరి కొనుగోలు కేంద్రాలలో రై తులు ఎదుర్కొంటున్న సమస్యలపై శని వారం డిసిఒ రామ్మోహన్ రావు తో చరవా ణిలో మాట్లాడారు వరిధాన్యంతూకం సమ యంలో తరుగు పేరుతో అదనంగా రెండు కిలోల ధాన్యాన్ని తీసుకోవడం తన దృష్టికి వచ్చిందని తరుగు తీసేఅధికారులపై సెంట ర్ల నిర్వాహకులపై వెంటనే చర్యలు తీసుకు ని రైతులకు నష్టం కలగకుండా చూడాలని ఆదేశించారురంగుమారిన ధాన్యాన్ని సైతం రైతుల నుండి కొనుగోలుచేయాలని తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు త రలించడానికితగినన్నిలారీలు అందుబాటు లో ఉండేలాచర్యలుచేపట్టాలని సూచించా రు రైతులెవరు ఆందోళన చెందవద్దని రైతు లెవరికీ అన్యాయం జరగనివ్వనని భరోసా కల్పించారు

## జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో సత్తాచాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైన గురుకుల విద్యార్థులు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్15/ అక్షరంన్యూస్:
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆ ధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఖో ఖో పోటీల్లోఎల్లారెడ్డిప్రభుత్వ గురుకుల పా ఠశాల విద్యార్థులు అద్భుతంగా రాణించా రు జిల్లాస్థాయిపోటీల్లో ద్వితీయ స్థానంలో గెలుపొంది ఉత్తమ క్రీడను కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకుఎంపికైనట్లుకళాశాల ప్రిన్సి పల్ నాగేశ్వరరావు తెలిపారు ఖోఖో యు/ 17 విభాగంలో జీవన్ దాస్ శ్రీనివాస్ వినోద్ ఖో ఖో యు/14 విభాగంలో ముఖేష్ ఎంపి కైనట్లు ఆయనతెలిపారుకళాశాలకు చెంది న విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావ డంతో ప్రిన్సిపల్ నాగేశ్వర్ రావు వైస్ ప్రిన్సి పల్ శ్రీనివాస్ వ్యాయామ ఉపాధ్యాయుడు సురేందర్ ఫిజికల్ డైరెక్టర్ నిఖిల్ సురేందర్ రెడ్డి తదితరులు విద్యార్థులకు అభినం దించారు


## నవంబర్ 17 నుంచి సీసీఐ మరియు మార్కెట్ యార్డు కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-15 అక్షరం న్యూస్‌బీ
నవంబర్ 17 నుంచి జిల్లాలోని మార్కెట్ యార్డులు, సీసీఐ మరియు ప్రైవేట్ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి రైతాంగానికి విజ్ఞప్తి చేస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.భారత పత్తి సంస్థ పత్తి జిన్నింగ్ మిల్లుల విషయంలో విధించిన నిబంధనలు సడలించే వరకు నవంబర్ 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సిసిఐ కొనుగోలు, ప్రైవేటు కొనుగోలు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు జిన్నింగ్ మిల్లు యాజమాన్యం తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రైతులు మార్కెట్ కు గాని లేదా జిన్నింగ్ మిల్ వద్దకు పత్తి తీసుకొని రావద్దని అన్నారు. ఆ సీసీఐ కు పత్తి అమ్ముకునే రైతులు తమ యొక్క స్లాట్ బుకింగ్ అయినా కూడా పత్తి తీసుకు రావద్దని తెలిపారు. కొనుగోళ్ల విషయంలో తదుపరి ఆదేశాలు వచ్చేవరకు రైతులు పత్తిని అమ్మకానికి తీసుకొని రావద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.

## వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

- ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి: షేక్ సలాం



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ నవంబర్15/అక్షరంన్యూస్:ఇంటర్మీడియట్ విద్యార్థుల నువార్షికపరీక్షలకుసన్నద్ధంచేయాలని ఇం టర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి షేక్ సలాంఅధ్యాపకులకుసూచించారుశనివారం లింగం పేట మండల కేంద్రంలోనిమైనారి టీగు రుకుల కళాశాలనుఆయనతనిఖీచేశారు క ళాశాలకు సంబంధించినరికార్డులను పరిశీ లించి అధ్యాపకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారుఈసందర్భంగామాట్లాడతూ చదువులో వెనుకబడిన విద్యార్థులను గు ర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిం చాలని అధ్యాపకులకుసూచించారు తరగ తిగదులనుపరిశీలించివిద్యార్థులతోమాట్లా డారు వార్షిక పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున కష్టపడి చదువుకోవాలని వంద శాతం ఉత్తీర్ణత సాధించికళాశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలనిసూచించారు ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపల్ మధుసూ దన్ రావు అధ్యాపకులుమొహమ్మద్ మజ్హ ర్ అర్షద్ ప్రవీణ్ సిఎల్ సి గోపి తదితరులు బోధ్ నేతరసిబ్బంది విద్యార్థులుపాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- కలెక్టర్: ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/నవంబర్15/ అక్షరంన్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రాల లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చూడాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు శనివారంఎల్లారెడ్డి సొసైటీ పరి ధిలోని గండిమాసానిపేటవరి ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు పంట తేమ శాతాన్ని స్వయంగా పరిశీలిం చి రైతులతో మాట్లాడివారిసమస్యలను అ డిగి తెలుసుకున్నారుఈసందర్భంగామాట్లా డుతూ రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాల ని సూచించారుధాన్యాన్నితూకం వేయించే ముందు పరిశీలించుకోవాలని తేమ శాతం 17 లోపు ఉండాలని అన్నారు అనంతరం కేంద్రం నిర్వాహకులతో అధికారులతో మా ట్లాడుతూ రైతుల నుండి శుభ్రం చేసిన ధా న్యాన్ని స్వీకరించాలని సేకరించిన ధాన్యా న్ని ట్యాగ్ చేయబడిన రైస్ మిల్లులకు వెను వెంటనే తరలించాలని ట్యాబ్ ఇంట్రీలు స రిగా నమోదు చేసుకోవాలని అన్నారు రై తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొ నుగోలు కేంద్రాలుపనిచేయాలని ఆదేశించా రు అనంతరం సొసైటీ అధ్యక్షుడు ఏగుల నర్సింలు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంట ఆర్డిఓ పార్థసింహారెడ్డి డి సి ఎస్ ఓ డి సి ఓ రామ్మోహన్ రావు డి ఎం సి ఎస్ఈ తహసిల్దార్ ప్రేమ్ కుమార్ ఇంచా ర్జ్ మండల వ్యవసాయ అధికారిఅనిల్ కు మార్ ఏఈఓ సతీష్ సిఈఓ విశ్వనాథం సొ సైటీ చైర్మన్ ఏగుల నర్సింలు సెంటర్ ఇన్చా ర్జ్ ప్రభుదాస్ రవాణా కాంట్రాక్టర్ తదితరు లు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

# జమ్మికుంట మండలం తనుగుల గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం





- బోల్తాపడిన వ్యవసాయ కూలీలు ప్రయాణిస్తున్న ఆటోలీ
- వ్యవసాయ కూలీలకు స్వల్ప గాయాలు

కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 15/అక్షరం న్యూస్: జమ్మికుంట మండలం తనుగుల గ్రామ శివారులో 25 మంది వ్యవసాయ కూలీలతో వెళుతున్న ఆటో ట్రాలీ అదుపుతప్పి బోల్తా పడింది. నలుగురికి తీవ్ర గాయాలు కాగా, కొంతమందికి స్వల్ప గాయాలతో జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. వ్యవసాయ కూలీలందరూ వీణవంక మండలం ఎల్బాక గ్రామానికి చెందిన వారిగా తెలిపారు. ఎల్బాక గ్రామం నుండి నాగారం గ్రామానికి పత్తి ఎరడానికి వెళ్తున్నట్లు వారు తెలిపారు. ఉదయం ఎలుపాక గ్రామానికి చెందిన రామకృష్ణ అనే వ్యక్తి ఆటో ట్రాలీలో దాదాపు 25 మంది కూలీలు బయలుదేరినట్లు భోగ శ్రీలత తెలిపారు. ట్రాలీ నడుపుతున్న ట్రాలీ డ్రైవర్ రాకేష్ అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వలనే తనుగుల క్రాస్ రోడ్డు మూలమలుపు వద్ద ట్రాలీ బోల్తా పడిందని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ తెలిపారు.

# బాబోయ్ ఇదేం చలి భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు



- పెరిగిన చలి తీవ్రత ఇబ్బంది పడుతున్న జనం

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-15(అక్షరం న్యూస్)

రాజన్న సిరిసిల్ల జిల్లాలో చలి మొదలైంది.. రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉదయం వేళలో ఈదురుగాలులు, మంచు కురుస్తోంది. వాస్తవంగా డిసెంబర్ మాసంలో చలి తీవ్రత ఎక్కువగా కనిపిస్తుంది.

ఉదయం 10 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు మండల వ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటున్నప్పటికీ, సాయంత్రం 5 తర్వాత పూర్తిగా మారిపోయి చల్లని వాతావరణం ఏర్పడుతోంది

ఈసారి నవంబరులోనే కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉదయం 9.30 గంటల వరకు కూడా చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో జనాలు రోడ్లమీదికి రావడం లేదు. సాయంత్ర కూడా చలి తీవ్రతకు రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. చలి మంటలతో గ్రామాల్లో సేద తీరుతున్నారు. చల్లని గాలులకు పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. అప్రమత్తంగా ఉండాలంటూ వైద్యులు హెచ్చరిస్తున్నారు.



## స్వెటర్లు, మప్లర్ల అమ్మకాల జోరు....

జిల్లా కేంద్రంలో వెచ్చదనం కోసం నూలు వస్త్రాల కొనుగోలు మొదలైంది. రాజస్థాన్, మహారాష్ట్ర నుంచి వచ్చిన చిరువ్యాపారులు సిరిసిల్లలో ప్రత్యేక గుడారాలు వేసుకొని దుకాణాలను ఏర్పాటు చేశారు. జిల్లాలోని వివిధ మండలకేంద్రాలలో కూడా వచ్చే జనం మంకీ క్యాప్‌లు, సాక్స్‌లు, జర్కిన్‌లు, స్వెటర్‌లు, టోపీలు, మప్లర్లతో చలిని ఎదుర్కోవడానికి కొనుగోలు చేస్తున్నారు. ఏడాదిలోనే కేవలం ఈ మూడు నెలలల్లోనే చలికి తప్పనిసరిగా వాడే స్వెటర్లు కొనుగోలు చేస్తుంటారు. ఉన్నితో తయారుచేసిన దుస్తుల కొనుగోలుకు ఇష్టపడుతారు. ఈసారి ధరలు కొంత పెరిగినా ఆకర్షణీయమైన రంగుల్లో స్వెటర్లు అమ్మకాలకు ఉంచారు. చిన్నపిల్లల క్యాపులు రూ 50 నుంచి రూ 100 వరకు, సాక్స్‌లు రూ 25 నుంచి రూ 100వరకు, జర్కిన్‌లు రూ 100 నుంచి రూ 700 వరకు, పెద్దలకు స్వెటర్లు రూ 200 నుంచి రూ 1000 వరకు టోపీలు రూ 50 నుంచి రూ 150 వరకు, జర్కిన్‌లు రూ 500 నుంచి రూ 1500 వరకు, చెవుల క్యాపులు రూ 50 నుంచి రూ 100 వరకు, మహిళల క్యాపులు రూ 30 నుంచి రూ 110 వరకు, మప్లరు రూ 75 నుంచి రూ 200 వరకు లభిస్తున్నాయి.

## అనేక ఆరోగ్య సమస్య లు

తీవ్రమైన చలి కారణంగా ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా హైపోథెర్మియా (శరీర ఉష్ణోగ్రత పడిపోవడం), చర్మం లోపలి కణజాలం గడ్డకట్టి గాయాలవడం (ఫ్రాస్ట్‌బైట్) వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. చల్లని వాతావరణం కారణంగా రోగ నిరోధక శక్తి మందగిస్తుంది. వైరస్‌లు సులభంగా వ్యాప్తి చెందుతాయి. న్యూమోనియా, ఇతర శ్వాసకోశ సమస్యలు తలెత్తుతాయి. ఆస్తమా, సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్) దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధుల లక్షణాలు తీవ్రతరం అవుతాయి. జ్వరం, దగ్గు, జలుబు, గొంతు నొప్పి, తుమ్ములు, తలనొప్పి, ముక్కు కారడం వంటి సమస్యలు వస్తాయి. ఇక చర్మ సమస్యల ( డ్రైస్కిన్, చర్మం పగిలిపోవడం, దురద) తీవ్రత పెరుగుతుంది. తీవ్రమైన చలికి లోనైతే రక్తనాళాలు కుంచించుకుపోవడం వల్ల రక్తపోటు, గుండె సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు

## జాగ్రత్తలు:

పెరుగుతున్న చలి తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు త్వరగా అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని వాతవారణ శాఖ తెలిపింది. వెచ్చని దుస్తులు ధరించాలి. ముఖ్యంగా రాత్రి, ఉదయం వేళల్లో ఉన్ని దుస్తులు, స్వెటర్లు, టోపీలు తప్పనిసరిగా ధరించాలని, ఉదయం పొగమంచు పూర్తిగా తగ్గిన తర్వాతే బయటకు వెళ్లాలని డాక్టర్లు చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితులు దృష్టిలో ఉంచుకుని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు



# డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు
- మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలులి
- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -15 అక్షరం న్యూస్‌బీ

డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు నష్టాల పట్ల జిల్లాల విస్తృతంగా ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.

శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 8 నుంచి 10వ తరగతి చదివే పిల్లలకు, ఇంటర్ పిల్లలకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాల పై అవగాహన కల్పించాలని అన్నారు. టీనేజ్ పిల్లల వ్యవహార శైలి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతర పరిశీలిస్తూ ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 14 నుంచి 20 వరకు సహకార వారోత్సవాలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 72 వ అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టరును ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్15 అక్షరం న్యూస్

నవంబర్ 14 నుంచి 20 వరకు సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సహకార సంస్థల ద్వారా ఆత్మనిర్బర్ భారత్ అనే నినాదంతో సహకార వారోత్సవాలు వారం రోజుల పాటు ఒక్కో అంశంతో నిర్వహించబడతాయని తెలిపారు. నవంబర్14న కార్యకలాపాల సామర్థ్యం, బాధ్యత, పారదర్శకతను పెంపొందిం చడానికి డిజిటలైజేషన్ ప్రోత్సాహం, నవంబర్15న త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయం-పరిశోధన, శిక్షణ ద్వారా సహకార విద్య పరివర్తన నిర్వహిస్తామని అన్నారు.నవంబర్16న సహకార సంఘాల ద్వారా గ్రామీణాభివృద్ధిని బలోపేతం చేయడంనవంబర్ 17న భారతదేశ సహకార సంస్థలకు జాతీయ సహకార విధాన వ్యవస్థ, నిర్మాణాత్మక ఆచరణ ఉంటుందని తెలిపారు.నవంబర్18న సహకార వ్యవస్థాపకత ద్వారా హస్తకళలు, చేనేత, కార్మిక, మత్స్య సంపదతో సహా యువత, మహిళలు బలహీన వర్గాల సాధికారత సాధించాలని అన్నారు.నవంబర్19న టూరిజం, ఆరోగ్యం, గ్రీన్ ఎనర్జీ రంగాలలో సహకార సంస్థలు-కిచెన్ వంటి కొత్త రంగాల్లో సహకార సంఘాల విస్తరణ,నవంబర్ 20న ప్రపంచ పోటీ శక్తికి అనుగుణంగా సహకార వ్యాపార నమూనాలలో ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల తదితరులు పాల్గొన్నారు..

# ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో నటించనున్న ప్రభాస్

ప్యాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సిని మా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంతు చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్ఆర్ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్ తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర సోర్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇదో యానిమేషన్ మూవీ అని, ప్రభాస్ లైవ్ గా నటించకపోవచ్చని, కేవలం తన పాత్రకు డబ్బింగ్ మాత్రమే చెబుతారని అంటున్నారు. ఇదింకా నిర్ధారణ కావాల్సి ఉంది. డాన్స్ మాస్టర్లు డైరెక్టర్లు కావడం కొత్త కాదు.లారెన్స్ రాఘవేంద్ర, ప్రభుదేవా బ్లాక్ బస్టర్లు సాధించారు. అమ్మ రాజశేఖర్ ఖాతాలోనూ సూపర్ హిట్ ఉంది. ప్రేమ్ రక్షిత్ కి వీళ్ళ నుంచి స్ఫూర్తి తీసుకుని ఉండొచ్చు.జనవరిలో రాజా సాబ్ విడుదల కాగానే ప్రభాస్ స్పిరిట్ లో బిజీ అయిపోతాడు. ఆ తర్వాత ఫౌజీ వేసవి లేదా దసరా పండక్కు ఉంటుంది. అటుపై కల్కి 2, సలార్ 2 శౌర్యంగపర్వం లైన్ లో ఉన్నాయి. ఇవి కాకుండా ప్రశాంత్ వర్మతో చేయాల్సిన సినిమా ఇంకా ఫైనల్ కావాలి. టాలీవుడ్ టాప్ స్టార్లలో ఎవరూ ఇన్నేసి సినిమాలతో బిజీగా లేరన్నది వాస్తవం. ఈ కాంబోకి పునాది రాజా సాబ్ షూటింగ్ లో పడిందట. గ్యాప్ లో ప్రేమ్ రక్షిత్ ఇచ్చిన నెరేషన్ ప్రభాస్ కి విపరీతంగా నచ్చేయడంతో ఎస్ చెప్పాడట. అభిమానులు మాత్రం టెన్షన్ పడుతున్నారు. ఈ టైంలో కొత్త దర్శకుడితో అంటే రిస్క్ అని వాళ్ళ ఫీలింగ్. హీరోనా కాదానేది తేలాల్సి ఉంది.

## రాజమౌళి నుంచి చాలా నేర్చుకుంటున్నా...

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 గురించిన ప్రతి అప్డేట్ వెబ్‌లో హాట్ టాపిక్‌గా మారిపోతోంది. ఈ చిత్రం కేవలం టాలీవుడ్‌కే కాదు, ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలుస్తుందనే అంచనాలు మొదటి రోజు నుంచే ఏర్పడ్డాయి.తాజా సమాచారం ప్రకారం, నవంబర్ 15వ తేదీ సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ నుంచి ఈ చిత్రానికి సంబంధించిన గ్రాండ్ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను అతి ఘనంగా నిర్వహించనున్నారు మేకర్స్. ఈ వేడుకకు దేశం నలుమూలల నుండి అభిమానులు హాజరుకానుండగా, సుమారు 50,000 మందికి పైగా ప్రేక్షకులు ప్రత్యక్షంగా పాల్గొననున్నారని అంచనా.ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో అందరికీ చేరవేయడం కోసం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లు జియో సినిమా మరియు హాట్‌స్టార్‌లు ఈ ప్రత్యక్ష ప్రసార హక్కులను సొంతం చేసుకున్నాయి. రామోజీ ఫిల్మ్ సిటీ మొత్తం ఈవెంట్ కోసం ప్రత్యేకంగా అలంకరించబడుతున్నదని, దేశంలోనే అతి పెద్ద ప్రీ-టీజర్ లాంచ్ ఈవెంట్‌గా నిలవబోతోందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.తాజాగా ప్రియాంక చోప్రా తన అభిమానులతో "ఆస్క్ మీ ఎనీథింగ్" సెషన్‌లో పాల్గొని, కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది. ముఖ్యంగా దర్శకుడు రాజమౌళి గారితో పనిచేయడం తన కెరీర్‌లో ఒక గొప్ప అనుభవమని చెప్పిన ఆమె, ఆయన సహకారంతో తాను తెలుగు భాషను చాలా క్లియర్‌గా మాట్లాడగలుగుతున్నానని ఆనందం వ్యక్తం చేసింది.తెలుగు తన మాతృభాష కాకపోయినా, తన డైలాగ్స్ తానే చెప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నానని, రాజమౌళి గారి పర్యవేక్షణలో తాను చాలా నేర్చుకుంటున్నానని ప్రియాంక తెలిపారు. ఆమె మాటల్లో, "రాజమౌళి సర్ ఒక విజనరీ. ఆయన సెట్‌లో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరు ఆయన చెప్పిన మాటకు ప్రాధాన్యత ఇస్తారు. ఆయన అనుమతి లేకుండా ఎవరూ సినిమాలోని ఒక్క సీన్ గురించీ బయటకు చెప్పరు," అని చెప్పింది. అయితే, గతంలో ప్రభాస్ %-% రానా లాంటి హీరోలు బాహుబలి సెట్లో, అలాగే ఎన్టీఆర్ %-% రామ్ చరణ్ లాంటి స్టార్స్ ఆర్ఆర్ఆర్ షూటింగ్ సమయంలో కూడా ఒక్క విషయం బయటకు వెల్లడించలేదు. కానీ ఈసారి మాత్రం, ఎస్ఎస్ఎంబీ 29 విషయంలో గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా కొన్ని రహస్య విషయాలను బయటపెడుతుండటంతో ఫ్యాన్స్‌లో భారీ కుతూహలాన్ని రేకెత్తిస్తోంది.

## రవీంద్ర జడేజా అరుదైన ఘనత..




భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో ఓ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. 4000 పరుగులు, 300 వికెట్లు సాధించిన దిగ్గజాల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికాతో ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆటలో ఈ ఘనతను సాధించాడు. తన ఇన్నింగ్స్‌లో 10వ పరుగు పూర్తి చేసిన జడేజా, టెస్టుల్లో 4000 పరుగుల మార్కును దాటాడు. దీంతో టెస్ట్ క్రికెట్ చరిత్రలో 4000 పరుగులు, 300కు పైగా వికెట్లు తీసిన నాలుగో ఆటగాడిగా జడేజా నిలిచాడు. ఇంతకు ముందు ఈ జాబితాలో దిగ్గజాలు ఇయాన్ బోథమ్, కపిల్ దేవ్, డానియల్ వెటోరి మాత్రమే ఉన్నారు. కేవలం 87 టెస్టుల్లోనే జడేజా ఈ ఘనత సాధించడం విశేషం. అత్యంత వేగంగా ఈ మైలురాయిని అందుకున్న ఆటగాళ్ల జాబితాలో ఇయాన్ బోథమ్ (72 టెస్టులు) తర్వాత రెండో స్థానంలో నిలిచాడు. జడేజా తన టెస్ట్ కెరీర్‌లో ఇప్పటివరకు 6 సెంచరీలు, 27 అర్ధ సెంచరీలతో పాటు 331 వికెట్లు పడగొట్టాడు. ఇదే మ్యాచ్‌లో మరో ఇద్దరు భారత ఆటగాళ్లు కూడా కీలక మైలురాళ్లు అందుకున్నారు. కేఎల్ రాహుల్ టెస్టుల్లో 4000 పరుగుల మార్కును దాటి, ఈ ఘనత సాధించిన 18వ భారత బ్యాటర్‌గా నిలిచాడు. మరోవైపు వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఓ అద్భుతమైన రికార్డు సృష్టించాడు. టెస్టుల్లో అత్యధిక సిక్సర్లు (91) బాదిన భారత ఆటగాడిగా వీరేంద్ర సెహ్వాగ్‌ను అధిగమించి అగ్రస్థానానికి చేరాడు.

# మెగా జాబ్మేళాను సద్వినియోగం చేసుకోండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా
- సింగరేణి అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలన.





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 15/అక్షరం న్యూస్ - : ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కొత్తగూడెం మెగా జాబ్ మేళాను తీర్చిదిద్దుతున్నామని, నిరుద్యోగ యువతీ యువకులు ఈ మెగా జాబ్మేళాను సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. స్థానిక కొత్తగూడెం క్లబ్లో ఆదివారం జరిగే మెగా జాబ్మేళా ఏర్పాట్లను సింగరేణి డైరెక్టర్ పిఆడ్పి కె వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా మేనేజర్ షాలేమ్ రాజ్ తదితర అధికారులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దాదాపు 65కి పైగా కంపెనీలు తరలివస్తున్నాయని, ఇప్పటికే సమారు 5 వేల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని చెప్పారు. కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సింగరేణి యాజమాన్యం సహకారంతో జాబ్మిళాను ఏర్పాటు



చేసినట్లు చెప్పారు. భారీస్థాయిలో జరగనున్న ఈజాబ్ మేళాతో ఈ ప్రాంత ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. ఇప్పటికే వలువురు రిజిష్టన్ చేసుకున్నారని, పేర్లు నమోదు చేసుకోని వారి కోసం క్లబ్ ఆవరణలో నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. సింగరేణి ఎస్ఓ 2 జిఎం కోటిరెడ్డి, ఏజిఎం సివిల్ రామకృష్ణ, డిజిఎం వర్సనల్ మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, గుర్తింపు సంఘ నాయకులు వట్టికొండ మల్లిఖార్జునరావు, నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, ఎండి యూసుఫ్, ధర్మరాజు, గుత్తుల శ్రీనివాస్, వంగా వెంకట్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి మరింత కృషి చేస్తాం

- హుస్నాబాద్ టూరిజంగా అభివృద్ధి చేస్తా.
- ఎల్లమ్మ చెరువులో 5.17 లక్షల రూపాయలతో 3 లక్షల చేప పిల్లల విడుదల.
- చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా ఉండేలా చెరువుల వద్ద సైన్ బోర్డుల ఏర్పాటు.
- పశువైద్య శాల ఆధునీకరణ , చేపల మార్కెట్ , స్టోరేజ్ సెంటర్ ,పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేస్తాం.
- మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి, మెట్టు సాయి కుమార్.



హుస్నాబాద్/సిద్దిపేట నవంబర్ 15(అక్షరం న్యూస్) మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి మరింత కృషి చేస్తామని,హుస్నాబాద్ టూరిజంగా అభివృద్ధి చేసి మత్స్య సంపద ద్వారా ఆర్థిక వృద్ధి సాధించేలా చర్యలు చేపడతామని చెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ లు వెల్లడించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు లో 5.17 లక్షల రూపాయలతో 3 లక్షల చేప పిల్లలు విడుదల చేశారు.ఎల్లమ్మ చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా 253 మంది మత్స్య కారుల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది.నియోజకవర్గం మొత్తం 165 చెరువులకు గాను 38 లక్షల 92 వేల



ఉచిత చేప పిల్లలు విడుదల చేయనున్నారు.ఈ పథకం వల్ల నియోజకవర్గంలో 4,144 మంది మత్స్య కారుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్య కారులను ఆర్థికంగా బలోపేతం చేసి,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్య శాఖ కీలకంగా మారేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఇప్పటికే నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు 3 మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్ అందించడం జరిగింది. అంతేకాకుండా ప్రమాదవశాత్తు మత్స్యకారులు మరణిస్తే వారికి గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని వచ్చి 5లక్షల రూపాయలు బీమా కల్పిస్తూ వారికి కుటుంబానికి భరోసా కల్పిస్తుంది.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ లో వెటర్నరీ హాస్పిటల్ నూతన భవనాన్ని నిర్మించి అధునాతన వెటర్నరీ హాస్పిటల్ నిర్మించాలని, అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న మోడర్న్ చేపల మార్కెట్ ను పూర్తి చేయాలని ,వెటర్నరీ డాక్టర్ పోస్టు మంజూరు చేయాలని,గోపాల మిత్ర సమస్యలు పరిష్కరించాలని మత్స్య పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తికి స్పందించి హుస్నాబాద్ పశువైద్య శాల ఆధునీకరణ , చేపల మార్కెట్ , స్టోరేజ్ సెంటర్ ,పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేస్తామని మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. గురుకులాల్లో మటన్ ,చికెన్ లాగా చేపలు కూడా మెనూ ఉండాలని ఇటీవల మంత్రి వాకిటి శ్రీహరి లేవనెత్తిన అంశాలు గురుకులాల్లో మెనూ లో చేపలు కూడా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు లో 3 లక్షల చేప పిల్లలు వేయగా ఇంకో 60 వేల చేప పిల్లలు , రొయ్యలు వేయాలని కోరారు. హుస్నాబాద్ టూరిజం అభివృద్ధి చేస్తున్నామని ఇక్కడికి వచ్చే వారు చేపలు కొనేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

-మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.

ఎప్పుడూ నియోజకవర్గం గురించి ఆలోచించే వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు.మత్స్య శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 123 కోట్లు కేటాయించారనీ దానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ బడ్జెట్ లో 84 కోట్ల చేపపిల్లలు 10 కోట్ల రొయ్య పిల్లలు రాష్ట్రంలో ఉన్న 26వేల నీటి వనరుల్లో ఉచిత చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందనీ వెల్లడించారు.చేపల ఉత్పత్తి కేంద్రాలు పెంచి గణనీయంగా పెంచి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ,అత్యాధునిక సదుపాయాలతో ఫిష్ మార్కెట్లు కూడ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.గుర్తించిన మత్స్యకారులకు కోటి40 లక్షలతో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని వచ్చామనీ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.చేపల పంపిణీ లో అవినీతికి తావులేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి మార్గదర్శకత్వంలో పారదర్శకంగా చేప పిల్లల పంపిణీ చేస్తున్నామని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్ ,సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మత్స్య సహకార సంఘం నాయకులు, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## నువ్వుల నూనెను వాడడం మరిచిపోకండి ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు..



మనం నిత్య జీవితంలో భాగంగా వివిధ రకాల పనులకు అనేక రకాల నూనెలను ఉపయోగిస్తుంటాం. తలకు ఒక నూనె రాస్తే వంటలకు ఒక నూనెను, శరీరానికి మసాజ్ చేసేందుకు ఇంకో నూనెను ఉపయోగిస్తాం. అయితే అన్ని పనులకు ఉపయోగించదగిన నూనె ఒకటుంది. అదే నువ్వుల నూనె. దీన్ని తలకు, శరీరానికి మర్దనా కోసం, వంటలకు కూడా ఉపయోగించవచ్చు. నువ్వుల నూనె అనేక పోషకాలను కలిగి ఉంటుంది. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. నువ్వుల నూనె సహజసిద్ధంగా తయారు చేసింది అయి ఉండాలి. అప్పుడు ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. నువ్వుల నూనెను మన నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు, ఆయుర్వేద వైద్యులు సూచిస్తున్నారు.

### చర్మ సంరక్షణకు..

నువ్వుల నూనెను వాడడం వల్ల చర్మానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇది చర్మాన్ని రక్షిస్తుంది. ఈ నూనెలో అనేక రకాల బి విటమిన్లు, విటమిన్ ఇ ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మ సమస్యలు తగ్గేలా చేస్తాయి. ఈ నూనెను వాడడం వల్ల చర్మం తేమగా మారి మృదువుగా ఉంటుంది. చర్మం పగలడం తగ్గుతుంది. పొడిబారడం నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. వృద్ధాప్య ఛాయలు తొలగిపోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. చర్మం కాంతివంతంగా మారుతుంది. నువ్వుల నూనె చిన్నారులకు కూడా ఎంతో మేలు చేస్తుంది. వారి ఆరోగ్యాన్ని ఈ నూనె రక్షిస్తుంది. ఈ నూనెలో ఉండే విటమిన్లు, మినరల్స్ చిన్నారుల దేహాన్ని పుష్టిగా ఉండేలా మారుస్తాయి. దీంతో వారు ఆరోగ్యంగా ఉంటారు. ఈ నూనెలో ఉండే విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు చిన్నారుల్లో కొవ్వు చేరకుండా చూస్తాయి. దీంతో వారు చిన్న వయస్సులోనే ఊబకాయులుగా మారకుండా ఉంటారు. అధికంగా బరువు పెరగకుండా అడ్డుకోవచ్చు.

### చిన్నారులకు..

చిన్నారులకు కనీసం వారానికి ఒకసారి అయినా సరే శరీరం మొత్తం నువ్వుల నూనెతో మర్దనా చేసి అనంతరం స్నానం చేయించాలి. దీని వల్ల వారికి ఎంతగానో హాయి లభిస్తుంది. కండరాల నొప్పులు తగ్గుతాయి. కండరాలు ప్రశాంతంగా మారుతాయి. దేహ పుష్టి కలుగుతుంది. వారు రాత్రి పూట చక్కగా నిద్రపోతారు. ఆరోగ్యంగా ఉంటారు. అలాగే వారి మెదడు యాక్టివ్‌గా మారుతుంది. చురుగ్గా ఉంటారు. చదువుల్లో రాణిస్తారు. అలాగే చిన్నారుల వెన్నెముక, కండరాలు బలంగా మారుతాయి. ఇక నువ్వుల నూనెను వాడడం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. ఈ నూనెలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### కీళ్ల నొప్పులు, వాపులకు..

నువ్వుల నూనెను వాడితే కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ నూనెలో ఉండే కాపర్, యాంటీ ఆక్సిడెంట్లు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అలాగే ఈ నూనెను వాడడం వల్ల శ్వాసకోశ వ్యాధులు తగ్గిపోతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్దకం తగ్గుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. పేగుల క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా నువ్వుల నూనె వల్ల మనం అనేక లాభాలను పొందవచ్చు.

## ఆలుబుఖర పండ్లను రోజూ తింటే ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో తెలుసా



ఆలుబుఖర పండ్లు మనకు చూడచక్కని ఎరుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వీటిని చూడగానే నోట్లో నీళ్లూరతాయి. ఈ పండ్లు ఎంతో రుచిగా ఉంటాయి. చాలా మంది ఈ పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఆలుబుఖర పండ్లు అనేక పోషకాలను కలిగి ఉంటాయి. ప్లమ్ జాతికి చెందిన ఈ పండ్లు మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ అందుబాటులో ఉన్నాయి. ఆలుబుఖర పండ్లను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఈ పండ్లు మనకు అనేక పోషకాలను, ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. ఆలుబుఖర పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకం తగ్గేలా చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండ్లలో సార్బిటాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. కనుక రోజూ సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి.

### ఎముకల దృఢత్వానికి

ఆలుబుఖర పండ్లను తినడం వల్ల ఎముకలకు ఎంతో మేలు జరుగుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం, ఆలుబుఖర పండ్లను తింటే ఎముకల సాంద్రత పెరుగుతుంది. దీని వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ పండ్లలో విటమిన్ కె, మాంగనీస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల నిర్మాణానికి, దృఢత్వానికి సహాయం చేస్తాయి. ఆలుబుఖర పండ్లలో పాలిఫినాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. శరీరంలోని వాపులు, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఈ పండ్లలో ఉండే ఆంథో సయనిన్స్ అనే సమ్మేళనాలు యాంటీ క్యాన్సర్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక వీటిని తింటే క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు.

### డయాబెటిస్ ఉన్నవారికి

ఆలుబుఖర పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. పైగా వీటిల్లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గేలా చేస్తాయి. అందువల్ల ఈ పండ్లను తింటే డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. ఆలుబుఖర పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని ద్రవాలను సమతుల్యంలో ఉంచుతుంది. సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. అలాగే శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు.

### డ్రై ఫ్రూట్స్ రూపంలో

ఆలుబుఖర పండ్లు మనకు తాజాగా, డ్రై ఫ్రూట్స్ రూపంలో రెండు రకాలుగా లభిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారు తాజా పండ్లను తినాలి. డ్రై ఫ్రూట్స్ రూపంలో ఉండే ఆలుబుఖర పండ్లను తింటే షుగర్ ఎక్కువగా లభించి రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కనుక షుగర్ ఉన్నవారు ఈ పండ్లను డ్రై ఫ్రూట్స్ రూపంలో తినకూడదు. ఇలా ఆలుబుఖర పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## ఎముకల ఆరోగ్యానికి..

కాడ్ లివర్ ఆయిల్‌ను తీసుకుంటే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకల సాంద్రత పెరుగుతుంది. ఈ ఆయిల్‌లో ఉండే విటమిన్ డి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. విటమిన్ డి వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియో పోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. కాడ్ లివర్ ఆయిల్‌లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కంటి సమస్యలను తగ్గిస్తుంది. కళ్లు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. విటమిన్ ఎ వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మం పొడిబారకుండా చూసుకోవచ్చు. చర్మ సమస్యలను తగ్గించుకోవచ్చు. అలాగే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. దీని వల్ల దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు.

### కొలెస్ట్రాల్ తగ్గేందుకు..

కాడ్ లివర్ ఆయిల్‌ను తీసుకుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఈ ఆయిల్‌లో ఉండే విటమిన్ డి శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తుంది. దీని వల్ల ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి చలికాలంలో ఎంతో మేలు జరుగుతుంది. కాడ్ లివర్ ఆయిల్ సప్లిమెంట్లు మనకు క్యాప్సూల్స్, లిక్విడ్ రూపంలో లభిస్తాయి. అయితే వీటిని డాక్టర్ పర్యవేక్షణలో వాడాల్సి ఉంటుంది. కొందరికి కాడ్ లివర్ ఆయిల్ పడకపోవచ్చు. కనుక వైద్యుల సలహాను పాటించాల్సి ఉంటుంది. ఇలా దీన్ని జాగ్రత్తగా తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## కంగారు పెడుతున్న క్యాన్సర్



భారతీయ మహిళల్లో క్యాన్సర్ ముప్పు ఎక్కువగా కనిపిస్తున్నది. పురుషులతో పోలిస్తే.. క్యాన్సర్ వచ్చే ప్రమాదం, చిన్న వయసులోనే మరణించే అవకాశం స్త్రీలలోనే అధికంగా ఉంటున్నది. ముఖ్యంగా.. ఆడవాళ్లలో ఊపిరితిత్తుల క్యాన్సర్ ఆందోళనకరంగా పెరిగిపోతున్నది. ఇండోర్, ఔట్‌డోర్ వాయు కాలుష్యం.. మహిళల్లో క్యాన్సర్‌కు కారణం అవుతున్నదని ప్రపంచ ఆరోగ్యసంస్థ చెబుతున్నది. తాజాగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ-ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ నిర్వహించిన సర్వే.. పలు ఆందోళనకర విషయాలను వెల్లడించింది. 2022 విశ్లేషణ ప్రకారం.. ప్రతి లక్ష మంది మహిళల్లో 104.5 మందికి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉన్నట్లు చెప్పింది. మరణాల రేటు 64.2గా నమోదైంది. పురుషుల్లో మాత్రం.. క్యాన్సర్ వచ్చే అవకాశం 91.5 ఉండగా.. మరణాల రేటు 62.2గా నమోదైంది. ఆ ఏడాది మనదేశంలో నమోదైన మొత్తం క్యాన్సర్ కేసులు 14,13,316.

ఇందులో 7,12,138 మంది మహిళలు కాగా, 6,91,178 మంది పురుషులు ఉన్నారు. అత్యధికంగా 81,748 మందిలో ఊపిరితిత్తుల క్యాన్సర్ బయటపడి.. 75,031 మంది మరణాలకు కారణమైంది. అంతేకాకుండా.. లంగ్ క్యాన్సర్ కేసులు ఎక్కువగా 50-74 ఏళ్ల పురుషులలోనే కనిపిస్తాయి. కానీ మహిళల్లో.. ఈ వ్యాధి ముందుగానే వస్తున్నది. సాధారణంగా 45-69 ఏండ్లలోనే లంగ్ క్యాన్సర్ దాడిచేస్తున్నది. ఇందుకు ఇండోర్, ఔట్‌డోర్ వాయు కాలుష్యమే ప్రధాన కారణమని అధ్యయనకారులు చెబుతున్నారు. బయో ఇంధనాలు, వంట నుంచి వచ్చే పొగకు ఎక్కువగా గురికావడం వల్ల.. మహిళల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్ పెరుగుతున్నదని తెలిపారు. ఇక పేలవమైన చికిత్సా ఫలితాల వల్ల మహిళల్లో మరణాల రేటు కూడా ఎక్కువగా ఉంటున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని నుంచి బయటపడాలంటే.. మహిళలు వాయు కాలుష్యం బారినపడకుండా ఉండాలని చెబుతున్నారు.

## దాల్చిన చెక్కతో ఇంటి చిట్కాలు అనేక అనారోగ్య సమస్యలకు అద్భుతంగా పనిచేస్తుంది

దాల్చిన చెక్క మన అందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని మనం మసాలా దినుసుగా అనేక వంటకాల్లో ఉపయోగిస్తుంటాం. దీన్ని మసాలా వంటకాల్లో ఎక్కువగా వేస్తుంటారు. దాల్చిన చెక్కను వేయడం వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. దాల్చిన చెక్కలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి మనకు కలిగే వ్యాధులను నయం చేసేందుకు సహాయం చేస్తాయి. దాల్చిన చెక్క మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అయితే పలు ఇంటి చిట్కాల్లో దాల్చిన చెక్కను ఎలా ఉపయోగించాలి, దీంతో ఏమేం లాభాలను పొందవచ్చు అన్న విషయాలపై చాలా మంది ఆలోచిస్తుంటారు. కానీ దాల్చిన చెక్కను చాలా సులభంగా ఉపయోగించవచ్చు. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

### కీళ్ల నొప్పులు, వాపులకు..

ఆర్థరైటిస్ ఉన్నవారికి దాల్చిన చెక్క ఎంతో మేలు చేస్తుంది. ఒక టీస్పూన్ దాల్చిన చెక్క పొడి, 2 టీస్పూన్ల నీరు, ఒక టీస్పూన్ తేనె కలిపి మెత్తని పేస్ట్‌లా చేయాలి. ఆ మిశ్రమాన్ని నొప్పి ఉన్న చోట రాయాలి. దీంతో ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఒక కప్పు నీటిలో 3 గ్రాముల దాల్చిన చెక్క పొడిని కలిపి రోజుకు రెండు సార్లు తీసుకోవాలి. దీంతో విరేచనాలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగు పడుతుంది. కొద్దిగా దాల్చిన చెక్క పొడి, నిమ్మరసంలను తీసుకుని బాగా కలిపి మిశ్రమంగా చేయాలి. దాన్ని మొటిమలు, మచ్చలు, బ్లాక్ హెడ్స్ పై రాయాలి. కొంత సేపటి తరువాత కడిగేయాలి. ఇలా రోజూ చేయడం వల్ల ఆయా సమస్యలు తగ్గుతాయి. ఆలివ్ నూనెను 100 ఎంఎల్ మోతాదులో తీసుకుని కొద్దిగా వేడి చేయాలి. అందులో ఒక టీస్పూన్ దాల్చిన చెక్క పొడి, 2 టీస్పూన్ల తేనె కలిపి ఆ మిశ్రమాన్ని సీసాలో నిల్వ చేసుకోవాలి. కొంత సేపటి తరువాత దాల్చిన చెక్క పొడి నూనెలో బాగా కలుస్తుంది. ఆ తరువాత ఆ మిశ్రమాన్ని తలకు బాగా రాయాలి. 15-30 నిమిషాల పాటు అలాగే ఉండి కడిగేయాలి. ఇలా తరచూ చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

అధిక బరువు తగ్గేందుకు

# చలికాలంలో ఈ హెర్బల్ టీలను రోజూ సేవించండి రోగ నిరోధక శక్తి పెరిగి దగ్గు, జలుబు తగ్గుతాయి

చలికాలంలో సహజంగానే చాలా మందికి శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, ఫ్లూ వంటి సమస్యల బారిన పడుతుంటారు. దీంతో తీవ్ర అవస్థ పడతారు. చలికాలంలో చాలా మందికి రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. దీంతో సహజంగానే ఆయా సమస్యలు వస్తుంటాయి. అయితే రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలను తీసుకుంటే ఈ సమస్యలకు సులభంగా చెక్ పెట్టవచ్చు. ఇక ఇందుకు గాను పలు హెర్బల్ టీలు మనకు ఎంతో సహాయం చేస్తాయి. సాధారణంగా చాలా మంది చలికాలంలో టీ, కాఫీలను అధికంగా తాగుతుంటారు. శరీరాన్ని వెచ్చగా ఉంచడం కోసం వారు అలా చేస్తుంటారు. అయితే వాటికి బదులుగా హెర్బల్ టీలను తాగితే మేలు జరుగుతుంది. దీంతో రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలను సులభంగా తగ్గించుకోవచ్చు. ఆయా సమస్యలను తగ్గించేందుకు పలు హెర్బల్ టీలను మనం ఈ సీజన్‌లో రోజూ తాగాల్సి ఉంటుంది.

### శిలాజిత్ టీ

ఆయుర్వేదంలో శిలాజిత్ అనే మూలికకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. ఇది హిమాలయాల్లో ఎత్తైన ప్రదేశాల్లో మాత్రమే లభించే తారు లాంటి పదార్థం. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దీన్ని పలు ఆయుర్వేద ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. శిలాజిత్‌ను తీసుకుంటే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. అయితే శిలాజిత్‌ను ఉపయోగించి తయారు చేసిన హెర్బల్ టీని సేవించడం వల్ల మనకు ఎంతో మేలు



జరుగుతుంది. ఈ టీని తాగితే మన శరీరానికి బలం లభిస్తుంది. శరీరం దృఢంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. ఈ టీని సేవించడం వల్ల మైండ్ రిలాక్స్ అయి మానసిక ప్రశాంతత లభిస్తుంది. శిలాజిత్ టీలో శొంఠి, అశ్వగంధ, జాపత్రి వంటి మూలికలను సైతం కలపాల్సి ఉంటుంది. దీంతో ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. ఈ టీని సేవించడం వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఇక శిలాజిత్ టీ మనకు మార్కెట్‌లో లేదా ఆన్‌లైన్‌లోనూ లభిస్తుంది.

### ఫ్రూట్ టీ

వివిధ రకాల పండ్లను ఉపయోగించి తయారు చేసే ఫ్రూట్ టీ కూడా మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీన్ని తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ప్రస్తుతం చాలా పండ్లకు చెందిన ఫ్రూట్ హెర్బల్ టీలను తయారు చేసి విక్రయిస్తున్నారు. వీటిని తాగడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. స్ట్రాబెర్రీ, మామిడి, పుచ్చకాయ, నారింజ వంటి పండ్లకు చెందిన ఫ్రూట్ టీలు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని రోజూ తయారు చేసుకుని తాగవచ్చు. ఈ ఫ్రూట్ టీలను సేవిస్తుంటే అనేక రకాల విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దగ్గు, జలుబు వంటి సమస్యలను తగ్గిస్తాయి. ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మనస్సు ప్రశాంతంగా మారేలా చేస్తాయి. దీంతో మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. అలాగే రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి తగ్గుతుంది.

### పసుపు టీ

రోజూ మనం వంటల్లో వాడే పసుపుతో టీ తయారు చేసి తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. గోరు వెచ్చని నీటిలో కాస్త పసుపు వేసి బాగా కలిపి తాగుతుండాలి. పసుపులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. పసుపును రోజూ తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -15(అక్షరం న్యూస్ )

పొలం పనులుకు వెళ్లిన రైతు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించిన ఘటన విషాదం నింపింది. ముస్తాబాద్ మండలంలోని అవునూర్ గ్రామానికి చెందిన బద్ది జయ సింహ రెడ్డి(65)అనే రైతు ఉదయం తన పొలం వద్దకు వెళ్ళి పనిచేస్తుండగా బోర్ మోటార్ వైరు తగిలి షాక్ తగలడంతో అక్కడిక్కడే మృతి చెందాడని ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ ఒక ప్రకటన లో తెలిపారు. మృతుని కుమారుడు బద్ది బాను చందర్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేపట్టినట్లు ఎస్ ఐ ఒక ప్రకటనలో తెలిపారు

## వానకాలం 2025 పంట ఉత్పత్తుల అమ్మకంపై తాసిల్దార్ కార్యాలయంలో సన్నాహాక సమావేశం



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 15/అక్షరం న్యూస్ :-తేదీ అనగా 15 నవంబర్ 2025 రోజున వానాకాలం 2025 పంట ఉత్పత్తుల అమ్మకంపై తాసిల్దార్ కార్యాలయంలో కేసముద్రం తాసిల్దార్ జి వివేక్ అధ్యక్షతన, రెవిన్యూ శాఖ, వ్యవసాయ శాఖ మరియు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మార్కెటింగ్ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ జి వివేక్ మాట్లాడుతూ రైతులు పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, కొనుగోలు కేంద్రాలలో ఉండవలసిన కనీస వసతుల మీద రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేపట్టవలసిన కార్యక్రమాల మీద సన్నాహక సమావేశం జరిగింది. కేసముద్రం మండల వ్యవసాయ అధికారి . బి వెంకన్న మాట్లాడుతూ,వరి పత్తి మొక్కజొన్న, వాన కాలం 2025 లో సాగు చేసినటువంటి పంటల వివరాలు వ్యవసాయ విస్తరణ అధికారులచే పంట నమోదు చేసిన అనంతరం,కొనుగోలు కేంద్రాలకు,తీసుకువెళ్లాలని వారు సూచించారు. ఈ సంవత్సరం నుంచి పత్తి పంట, పంట నమోదు అనంతరం, కిసాన్ కపాస్ యాప్ ద్వారా స్లాబ్ బుక్ఎంచుకున్న తర్వాత మాత్రమే ఎంచుకున్న మిల్లుకు రైతులు పత్తిని తీసుకెళ్లి మద్దతు ధరలను పొందాలని తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండేటట్లు చూసుకొని,పంట నమోదు అయినది సీసీఐ వారి పోర్టల్ లో అప్డేట్ అయినంక మాత్రమే స్లాట్ బుక్ చేసుకొని ఎంచుకున్న మిల్క్ తీసుకెళ్లి పంట ఉత్పత్తులను అమ్ముకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ క్రాంతి కిరణ్, మార్కెటింగ్ శాఖ అధికారులు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు, డిప్యూటీ తాసిల్దార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ జి పి ఓ లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## శభాష్ దేవాపూర్ పోలీస్ అపస్మారక స్థితి లో ఉన్న వ్యక్తి ప్రాణం కాపాడిన ఎస్ ఐ దేవాపూర్, సిబ్బంది



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ సాంకేతిక పరిజ్ఞానంతో చిత్తశుద్ధి కలిగిన ఒక ఎస్సై నిండు ప్రాణాన్ని కాపాడాడు. ఫిర్యాదుకు వెంటనే స్పందించడం వల్ల ఆయన సమయానికి ఒక వ్యక్తిని రక్షించి పోలీసు శాఖకు వన్నెతెచ్చారు. శనివారం ఉదయం సుమారు 8:00 గంటలకు కాల్వల తిరుపతి ఆనే వ్యక్తి తన బార్యతో గొడవపడి నేను సచ్చిపోత అనుకుంటూ ఇంటి నుండి వెళ్లిపోయి చాలా సమయం వరకు ఇంటికి రాకపోయేసరికి తన కుటుంబ సభ్యులు అతని గురించి చుట్టుపక్కల అంతటా వెతికిన కనిపించక పోయేసరికి అతని పెద్ద కొడుకు తన తండ్రి కనిపిస్తాలేడు అని పోలీస్ స్టేషన్ కి వచ్చి పిర్యాదు చేయగా దేవాపూర్ ఎస్ఐ గంగారాం వెంటనే స్పందించి సాంకేతిక పరిజ్ఞానంతో ఒక గంట సమయంలోనే అతడు దేవాపూర్ లో సల్పల వాగు సమీపం లోని అటవీ ప్రాంతంలో ఉన్నాడు అని గుర్తించి వెంటనే తన సిబ్బందిని తీసుకొని అక్కడికి వెళ్ళగా తిరుపతి అటవీ ప్రాంతం లో ఒక చెట్టు కింద అపస్మారక స్థితి లో పడి ఉండడం గమనించి వెంటనే స్పందించి తిరుపతిని చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించారు.

## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

### మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్,నవంబర్15 విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు. గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళ్లు చైర్స్ పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ

**•పెళ్లిరోజు పురస్కరించుకొని కార్యక్రమం.**

**• బనిశెట్టి విజయ వెంకటేష్ ను సన్మానించి అభినందించిన ఉపాధ్యాయులు.**



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 15/అక్షరం న్యూస్ కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి రోడ్డులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి విజయ వెంకటేష్ ల పెళ్లి రోజు పురస్కరించుకొని పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్లు స్వీట్స్ పంపిణీ చేయగా ఉపాధ్యాయులకు కుర్చీలను కూడా బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, భానుతు దేవ్ సింగ్ మాట్లాడుతూ పెండ్లి రోజులు పుట్టినరోజులు ఈ రీతిగా పిల్లల మధ్య జరుపుకోవడం శుభపరిణామని ప్రతి ఒక్కరిలా సేవా కార్యక్రమంలో తమ పుట్టినరోజు పెళ్లిరోజు జరుపుకోవాలని ఆయన అన్నారు బనిశెట్టి విజయ వెంకటేష్ లు మాట్లాడుతూ. మా తండ్రి బనిశెట్టి చక్రపాణి,పేదలకు సహాయం చేయాలని చెప్పే వారని వారి మాటలకు లోబడి అనుకూలంగా మా కుటుంబంలో ఏ పెళ్లి రోజు గాని పుట్టినరోజు గాని నిరుపేదల మధ్య జరుపుకోవాలని తీర్మానం చేసుకున్నామని, నేటి యువత ముఖ్యంగా బర్డేలు ఇలాంటి పిల్లల మధ్య నిరుపేదల మధ్య జరుపుకోవాలని అది దేవుని ఆశీర్వాదాలు అందుకుంటారని తెలిపారు,అలాగే పిల్లల మధ్య ఇలా జరుపుకోవడం మాకు ఆశీర్వాదంఅన్నారు. మీ ఆశీర్వాదాలు ఆ దేవుని దీవెనలు మాకు కావాలని ఇంకా ప్రపంచవ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులకు నిరుపేదలకు సేవ చేయాలని ఆ దేవుని దయతో చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బనిశెట్టి నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, ప్రణీత,వెన్నెల,జ్యోతి, అనిత, కే రేణుక, 64,పిల్లలు, పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ ద్వారా ఉచిత పాలిటెక్నిక్,లైబ్రరీ పుస్తకాల పంపిణీ




మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 15/అక్షరం న్యూస్ :-ఎన్ఎఫ్‌హెచ్‌సి మిషన్ విద్య విజ్ఞాన్ సేవా కార్యక్రమం లో భాగంగా, నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసముద్రం మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్ పరీక్ష పుస్తకాలు, 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పుస్తకాలు ,ఇంగ్లీష్ డిక్షనరీలు, అబ్దుల్ కలాం జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేసముద్రం ఎంఈఓ కాలేరు యాదగిరి మరియు పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ కాట్రగడ్డలు మాట్లాడుతూ పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులు పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ కొరకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ పరీక్షకు సన్నద్ధమయ్యేందుకు ఈ కార్యక్రమం ద్వారా పంపిణీ చేసే పుస్తకాలు ఎంతో దోహద పడతాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేస్తున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు,ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శాస్త్రవేత్త మోహన్ మరియు బృందం ఆలోచన అభినందనీయమైనవి అని తెలిపారు. ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ మందవిక్రమ్ మాట్లాడుతూ "ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ విద్య,విజ్ఞానం మరియు యువత అభివృద్ధి రంగాలలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతోందనీ అన్నారు. పాలిటెక్నిక్ కళాశాల కేసముద్రంలో అందుబాటులో ఉండడంతో ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి రావడం జరిగిందని ఇట్టి సదవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నతా శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ సేవలు మరియు గైడెన్స్ కోసం 7892782387 వాట్సాప్ నెంబర్ సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సచ్ దేవా స్కూల్ అండ్ కాలేజీలో మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభం హాజరైన ఎన్ టి పి సి ఈ డి

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

సచ్దేవ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ జూనియర్ కళాశాలలో విబ్రాంట్ సైన్స్ ఫెయిర్ ను రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ని కుమార్ సమంత జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ప్రతి ఏటా పెద్ద ఎత్తున నిర్వహించే ఈ సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు అనేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు. ఈసారి కూడా విద్యార్థులు తయారుచేసిన కొత్త కొత్త నమూనాలు, ప్రయోగాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులు, సమీప పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మరింత సందడి తెచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టిపిసి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రన్ కుమార్ సమంత, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. శాస్త్రంపై ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. అతిథులుగా బిజొయ్ కుమార్ సిక్దార్, ప్రవీణ్ కె. చెచిధరి, ఆశిష్ వాంకేడే, రవి సబావత్, కె.వి.ఎం. కె. శ్రీనివాస్ పాల్గొని విద్యార్థుల పనిని పరిశీలించి అభినందనలు తెలిపారు. ప్రదర్శనలో శాస్త్ర నమూనాలు, ప్రాజెక్టులు, వివరణాత్మక ప్రదర్శనలు సందర్శకుల్లో ఆసక్తిని రేకెత్తించాయి. పిల్లల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో శాస్త్ర ఆలోచనలను పెంపొందిస్తాయని తెలిపారు. పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు



## హామీలు నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగిస్తాం

**•మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి**

**•జిల్లా మధ్యాహ్న భోజన ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్**




పెద్దపల్లి టౌన్ నవంబర్ 15 అక్షరం న్యూస్

తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమయం కొనసాగిస్తామని మధ్యాహ్న భోజన జిల్లా ప్రధాన కార్యదర్శి పూసల రమేష్ అన్నారు. శనివారం రోజున స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా చేసి కలెక్టరేట్ ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వాలు మారిన తలరాత మారడం లేదని, సమస్యలు ఎప్పటికప్పుడు పెరుగుతున్నాయి తప్ప సమస్యల పరిష్కారానికి ఏ ప్రభుత్వం కృషి చేయడం లేదని, తద్వారా మధ్యాహ్న భోజన కార్మికుల బ్రతుకులు అగమ్య గోచారంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో మధ్యాహ్న భోజన వర్కర్లకు సరైన న్యాయం జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నైనా మా సమస్యలకు ఒక పరిష్కారం దొరుకుతోందని అనుకున్నామని, కానీ రెండు సంవత్సరాలు గడిచిన మా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. మా ప్రధాన సమస్యలు అంగన్వాడీ సెంటర్లలో నిత్యావసర సరుకులు ఎలా ఇస్తున్నారో మాకు కూడా అలాగే నిత్యావసర సరుకులు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన వర్కర్లను కార్మికులుగా గుర్తించి నెలకు పదివేల రూపాయల గౌరవ వేదం చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న పాత బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా సమస్యలపై సానుకూలంగా స్పందించి పాఠశాలలలోని పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించే వరకు నేటి నుండి నిరవధిక సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల యశోద, రాధమ్మ, లావణ్య, కళావతి, జుబేదా జిల్లావ్యాప్తంగా ఉన్న మహిళా భోజన కార్మికులు పాల్గొన్నారు

# రామగుండం అండర్ బ్రిడ్జ్ సమస్యలపై స్పందించిన మున్సిపల్ కమిషనర్





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం అండర్ బ్రిడ్జ్ వద్ద నెలకొన్న మురికి నీరు, వెలుతురు సమస్యలు పరిష్కార దిశగా ముందడుగు వేశాయి. గతంలో ఈ ప్రాంతం మురికి నీటితో నిండి, లైటింగ్ సమస్యలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడగా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీన్స్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్‌కి సమర్పించిన వినతిపత్రంపై అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు, రైల్వే శాఖ కలిసి తక్షణ చర్యలు తీసుకుని, ఇండ్ల నుండి అండర్ బ్రిడ్జ్‌కు రావుతున్న మురికి డ్రైనేజీ నీటిని మరో దిశకు మళ్లించారు. అదేవిధంగా, బ్రిడ్జి వద్ద వెలుతురు సమస్యను పరిష్కరించి లైటింగ్ సదుపాయాన్ని కల్పించారు.

అండర్ బ్రిడ్జ్ గతంలో మురికి నీటితో దుర్వాసనతో ఉండడాన్ని పరిగణలోకి తీసుకుని, శుభ్రత పనులను కూడా వేగంగా పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజల సమస్యను గుర్తించి తక్షణ స్పందన చూపిన మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది, రైల్వే అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు

# గూగులోత్ చాంప్లా మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 15/అక్షరం న్యూస్ /కేసముద్రం మండలం,కాట్రపల్లి గ్రామానికి చెందిన మాజీ పీసీసీ సభ్యులు గుగులోత్ దాస్రు నాయక్ సోదరుడు గుగులోత్ కీఎఎశేఎఎ గూగులోత్ చాంప్లా నాయక్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి మృతి చెందగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా!!భూక్యా మురళి నాయక్ వారి ఇంటికి వెళ్లి గుగులోత్ చాంప్లా మృతదేహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారి కుటుంబ సభ్యులకు మా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది. వారిని అన్నివిదాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి




వెంకన్న, పిఎసిఎస్ చైర్మన్ మద్రి రంగారావు, బండారి దయాకర్, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూనంనేని నేతృత్వంలో నిరుద్యోగుల వర వేదిక




- కొత్తగూడెం క్లబ్లో నేడే మెగా జాబ్ మేళా
- తరలివస్తున్న 65కి పైగా కంపెనీలు
- మూడు వేల ఉద్యోగాల కల్పనే ధ్యేయం
- ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న ఐదు వేల మంది
- హాజరుకానున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం / నవంబర్ 15/అక్షరం న్యూస్ – : సింగరేణి సంస్థ సౌజన్యం, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో కొత్తగూడెం క్లబ్ వేదికగా నేడు జరిగే మెగా జాబ్ మేళా నిరుద్యోగుల వర వేదిక కానుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారు. జాబ్ మైళాకు రిజిష్టేన్ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఈ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కోసం క్యూర్ కోడ్ కూడా రూపొందించారు. ఈ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ ఫామ్ ఓపెన్ అవుతుంది. తద్వారా నిరుద్యోగులు పూర్తి వివరాలతో నమోదు చేసుకోవచ్చు. ఆన్లైన్ సౌకర్యమే కాకుండా ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకునేందుకు కొత్తగూడెం క్లబ్ వద్ద వేర్వేరుగా రెండు కౌంటర్లను ఏర్పాటు చేశారు. అప్పటికప్పుడు తమ పేర్లను నమోదు చేసుకున్న వారు కూడా జాబ్మేళాలో పాల్గొనేందుకు వెసులుబాటు కల్పించారు. ఈ జాబ్మేళాకు దిగ్గజ సాఫ్ట్వేర్, మోటార్ రంగ సంస్థలతో పాటు సుమారు 65కి పైగా కంపెనీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తరలివస్తున్నాయి. ఒక్కొక్క అభ్యర్థి ఐదు కంపెనీల్లో ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు ప్రాంగణంలో పాస్ సౌకర్యం కల్పించారు. రిజిష్టేన్ చేసుకున్న ప్రతీ ఒక్కరికీ పాస్ ఇవ్వనున్నారు. ఉద్యోగాలకు ఎంపికైనా వారికి అక్కడక్కడి జాయినింగ్ లెటర్లు ఇచ్చే ఏర్పాట్లు కూడా చేశారు. కొత్తగూడెం లో నిర్వహించే జాబ్ మేళా నిరుద్యోకులకు వరంగా మారనుంది. సుమారు మూడు వేల మందికిఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ఎంఎల్ఎ కూనంనేని సాంబశిరావు నేతృత్వంలో కార్యచరణ రూపొందించారు. ఇప్పటికే జాబ్ మేళా కోసం సుమారు 5 వేల మందికి పైగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఆదివారం నాటికి ఆ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాబ్మేళాకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరై ప్రారంభిస్తారు. జాబ్మేళాపై విస్తృత ప్రచారంలో భాగంగా ఆటోల ద్వారా



ప్రచారం చేస్తున్నారు. మరో ప్రక్క సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. జాబ్మళా కోసం కొత్తగూడెం క్లబ్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు సుమారు 60కి పైగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే వారి కోసం సదుపాయాలు కల్పించారు. హైదరాబాద్ వంటి మహానగరాలకు ఉద్యోగాల వేట కోసం వెళ్లి కంపెనీల చుట్టూ తిరిగి అలిసిపోయే వని లేకుండా కొత్తగూడెం కేంద్రంగా సింగరేణి సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో జరిగే ఈ మెగాజాబ్ మేళా ఓ సువర్ణ అధ్యాయంగా మిగిలిపోతుందని పలువురు అభిప్రాయవడుతున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం షాలేమ్ రాజ్ తో కలిసి జాబ్మెళా ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## ‘5 బిలియన్ డాలర్లు చెల్లించాల్సిందే

**లేకుంటే పరువు నష్టం దావా వేస్తా’**

**బీబీసీకి డొనాల్డ్ ట్రంప్ అల్టిమేటం**

న్యూఢిల్లీ, నవంబర్15 ప్రముఖ అంతర్జాతీయ వార్తా ప్రసార సంస్థ బీబీసీ తనకు క్షమాపణలు చెప్పినా ఆ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. బీబీసీపై బిలియన్ నుంచి 5 బిలియన్ల డాలర్ల వరకు పరువు నష్టం దావా వేయనున్నట్లు ట్రంప్ వెల్లడించారు. వచ్చే వారం కేసు వేయనున్నట్లు చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ ఎయిర్?ఫోర్స్? వన్?లో మాట్లాడుతూ, బీబీసీ ఇప్పటికే తనకు క్షమాపణ చెప్పింది కానీ పరిహారం చెల్లించడానికి నిరాకరించిందన్నారు. అందుకే వచ్చే వారం పరువు నష్టం దావా వేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మేము బీబీసీ మీద దావా వేస్తాం. మేము వారిపై 1-5 బిలియన్ డాలర్ల మేర దావా వేస్తాం. బహుశా వచ్చే వారం ఎప్పుడైనా ఈ దావా వేస్తాం. మనం అలానే చేయాలి. ఎందుకంటే వారు మోసం చేశారు. నా నోటి నుంచి వచ్చిన పదాలను మార్చారు. తప్పుడు అర్థం వచ్చేలా దాన్ని పబ్లిష్ చేశారు. చివరకు అది ఎడిటింగ్ లోపం చెప్పి క్షమాపణలు అడిగారు. కానీ నాకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించడానికి నిరాకరించారు. అందుకే వారిపై దావా వేయాలని ఆలోచిస్తున్నా. ఈ విషయంపై త్వరలోనే బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో మాట్లాడుతానని అన్నారు. బీబీసీ తప్పుగా ఎడిట్? చేసిన క్లిప్?ను ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పి, పరిహారం చెల్లించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గతంలోనే ట్రంప్ న్యాయవాదులు హెచ్చరించారు. ఇందుకోసం శుక్రవారం రాత్రి 10 గంటల వరకు గడువు ఇచ్చారు. ట్రంప్? 2021 జనవరి 6న ఓ ప్రసంగం చేశారు. అందులో అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ‘ఫైట్? లైక్ హెల్?’ అని చెప్పారు. కానీ బీబీసీ ఆ మాటలను తప్పు అర్థం వచ్చేలా మార్చింది. డొనాల్డ్? ట్రంప్ హింసాత్మక చర్యలకు ప్రత్యక్షంగా పిలుపునిచ్చారు అనే తప్పుడు అభిప్రాయం కలిగేలా చేసింది. దీనితో వివాదం చెలరేగింది. చివరకు బీబీసీ తన తప్పును ఒప్పుకుంది. ఆ తప్పుడు ఎపిసోడ్?ను ఉపసంహరించుకున్నట్లు బీబీసీ తెలిపింది. ఆ తరువాత బీబీసీ డైరెక్టర్? జనరల్? టిమ్ డేవి, న్యూస్ చీఫ్? డెబోరా టర్నెస్? రాజీనామాలు చేయాల్సి వచ్చింది. చివరికి బీబీసీ ఛైర్మన్ సమీర్ షా క్షమాపణలు చెబుతూ వైట్?హౌస్?కు వ్యక్తిగతంగా లేఖ పంపారు. బీబీసీ న్యాయవాదులు ట్రంప్ న్యాయబృందాన్ని కూడా సంప్రదించారు. అయితే తప్పు చేసినందుకు క్షమాపణలు చెప్పిన బీబీసీ, పరువు నష్టం దావాకు ఆస్కారం లేదని తేల్చిచెప్పింది. దీనితో ట్రంప్?నకు చిర్రెత్తుకు వచ్చింది. ‘బీబీసీ ప్రజలను మోసం చేసిందంటూ’ ధ్వజమెత్తారు. పరువు నష్టం దావా వేయకపోతే, ఇతరుల విషయంలోనూ వార్తా సంస్థలు ఇలానే ప్రవర్తించే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. ట్రంప్ దావా వేస్తామని చెప్పినప్పటికీ కొన్ని చట్టపరమైన అడ్డంకులు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. యూకేలో పరువు నష్టం కేసు దాఖలు చేయడానికి ఇప్పటికే గడువు ముగిసింది. ఎందుకంటే సదరు డాక్యుమెంటరీ ప్రసారం అయ్యి ఒక ఏడాది గడిచిపోయింది. పైగా యూకేలో పెద్ద మొత్తంలో (1-5 బిలియన్ డాలర్లు) పరిహారం అందించడం చాలా అరుదు. పైగా బీబీసీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీ వల్ల తన పరువుకు నష్టం కలిగిందని నిర్ధరించడం చాలా కష్టం అని నిపుణులు చెబుతున్నారు.

## ‘ఏరో ఇంజిన్ రాజధాని’గా దిశగా అడుగులు

**2030 నాటికి రాష్ట్రాన్ని ఆదిశగా తీర్చిదిద్దుతాం**

**ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

హైదరాబాద్,నవంబర్15 గచ్చిబౌలి ఐఎస్బీ లో సమ్మిట్‌ను కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌బీ, ముంజాల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ కలిసి నిర్వహించిన ‘ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వేగవంతమైన మార్పులను తెలంగాణ తనకు అనుకూలంగా మార్చుకునే దిశగా పనిచేస్తుందన్నారు. ప్రపంచంలో గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని, ఇది తెలంగాణకు పెద్ద అవకాశమని అన్నారు. గతేడాది దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5 లక్షల కోట్లను దాటడం, రక్షణ ఎగుమతులు 12 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ శక్తిని సూచిస్తోందని వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం కీలక భాగం కానుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కి పైగా అంతర్జాతీయ, జాతీయ ఏరోస్పేస్ డిఫెన్స్ కంపెనీలు, 1,500కి పైగా ఎంఎస్ఎంఈలు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి తీసుకెళ్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023%-%24లో రూ.15,900 కోట్లుగా ఉండగా, 2024%-%25లో తొలి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల విజయాన్ని చూపిస్తోందని మంత్రి చెప్పారు. ఆదిభట్లలో టాటా, సాఫ్రాన్ రూ.425 కోట్ల విలువైన యంత్రాంగం ఇటీవల ప్రారంభమైందని, త్వరలోనే జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ రూ.800 కోట్లతో యూఏవీ తయారీ కేంద్రం, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ రూ.500 కోట్లతో డిఫెన్స్ ఫెసిలిటీ కూడా ప్రారంభంకానున్నాయని వెల్లడించారు. ఇంకా పలువురు దిగ్గజ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయని మంత్రి తెలిపారు.

## అమెరికాలో తెలంగాణ కనెక్ట్స్ కార్యక్రమం

**రాష్ట్రానికి పెట్టుబడులు లక్ష్యంగా ముందుకు**

హైదరాబాద్,నవంబర్15 తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో అమెరికాలోని పలు నగరాల్లో తెలంగాణ కనెక్ట్స్ 2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీన్ని లక్ష్యం విదేశాలలో ఉన్న పెద్ద పెట్టుబడిదారులను, అక్కడ స్థిరపడిన తెలుగు ఎన్నారైలను తెలంగాణంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించడమే. తెలంగాణ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోంది, ఇక్కడ పెట్టుబడులు పెడితే ఎంత లాభం ఉంటుందో ఈ కార్యక్రమాల్లో వివరిస్తున్నారు. ఈ కార్యక్రమం అమెరికాలోని న్యూ మెక్సికో, న్యూజెర్సీ, వర్జీనియా, నార్త్ కరోలినా నగరాలలో జరుగుతుంది. నవంబర్ 21 న్యూ మెక్సికో, నవంబర్ 25న న్యూజెర్సీ, నవంబర్ 29న వర్జీనియా, డిసెంబర్ 2 నార్త్ కరోలినాలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. డిసెంబర్ 6న అట్లాంటాలో పెద్ద సదస్సు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్, జార్జియాలోని భారత కాన్సుల్ జనరల్ రమేష్ బాబు లక్ష్మణన్ హాజరుకానున్నారు. డాక్టర్ ఖాన్ తమ ప్రసంగంలో తెలంగాణలో ఉన్న పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని వివరిస్తారు. రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామిక, ఆర్థిక రంగాలతో లోతైన సహకారాన్ని పెంచేందుకు ఆయన ప్రోత్సహిస్తారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలోనే అత్యంత ప్రగతిశీల, వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా అవతరించిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రం పెట్టుబడిదారులకు ముఖ్యమైన ప్రయోజనాలను అందిస్తోంది.

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

• జన్మదిన వేడుకల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్15 అక్షరం న్యూస్‌బీ

జర్నలిస్టులకు హక్కుగా దక్కాల్సిన సంక్షేమ ఫలాల కోసం శాయాశక్తుల కృషి చేస్తానని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు. శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రెస్ క్లబ్బులో సహచర జర్నలిస్టులు శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక యేళ్ళుగా జర్నలిజం వృత్తినే నమ్ముకొని సమాజసేవలో భాగంగా నిలుస్తున్నవారి ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటం శోచనీయమన్నారు. ఎన్నికల సందర్భంగా వరాలు కురిపించడం, జర్నలిస్టులను ప్రకటనలతో మురిపించడం మినహా ప్రభుత్వం నుండి అందుతున్న సహాయం శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఒక ప్రణాళిక ప్రకారం ఉద్యమాలను కొనసాగించి పాలకులను ఒప్పించేందుకు పాటుపడతానని, తన జన్మదినం సందర్భంగా దీవెనలందించిన ప్రతీ ఒక్కరికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, సీనియర్ జర్నలిస్టులు బొల్లబత్తిని రాజేందర్, అంకరి ప్రకాష్, ఎర్రోజు వేణుగోపాల్, లైశెట్టి రాజు, తిరుపతి యాదవ్, నగిశెట్టి శ్రీనివాస్, బందెల రాజశేఖర్, మారుపాక అంజి, అర్కూటి మాలేష్, తిర్రి సుధాకర్ గౌడ్, దొమ్మటి రాజేష్, సంపత్, రేవెల్లి తిరుపతి, తూర్పాటి శ్రీనివాస్, కొయ్యడ తిరుపతి, అనకట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కోర్టుల్లో స్పెషల్ లోక్ అదాలత్‌లో 1,349 కేసుల పరిష్కారం

• బాధితులకు రూ. 24 లక్షల పరిహారం



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 15 అక్షరం న్యూస్‌బీ

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి సునీత కుంచాల ఆదేశాల మేరకు, శనివారం పెద్దపల్లి జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సివిల్, పోలీస్ చెక్ బౌన్స్, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్, సమ్మరీ ట్రయల్ కేసులు సహా మొత్తం 1,349 కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించబడ్డాయి. మోటార్ వాహన చట్టం కింద ప్రమాదాల్లో బాధితులకు రూ. 24 లక్షల పరిహారం అందించబడిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కుంచాల సునీత తెలిపారు. మండలాల వారీగా కేసుల వివరాలు: పెద్దపల్లి కోర్టులు 446 కేసులుసుల్తానాబాద్ ఓదెల కోర్టులు 171 కేసులుమంథని కోర్టులు 205 కేసులుగోదావరిఖని కోర్టులు 527 కేసులుస్పెషల్ లోక్ అదాలత్‌లో గౌరవ న్యాయమూర్తులు, అడ్వొకేట్స్, పోలీస్ అధికారులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ పత్రిక దినోత్సవం




ఓదెల / పెద్దపల్లి నవంబర్ 15(అక్షరం న్యూస్)

నేడు జాతీయ పత్రిక దినోత్సవం 1966 నవంబర్ 16 ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పడిన సందర్భంగా ఈ రోజును జరుపుకుంటారు భారతదేశంలో పత్రిక స్వేచ్ఛను పెంపొందించడం ఈ దినం యొక్క లక్ష్యం ఏర్పాటు చేసుకున్నారు 1956లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబర్ 16 న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటయింది పత్రికా రంగం ఎదుర్కొంటున్న సవాలను చర్చించడం పత్రికా స్వేచ్ఛను కాపాడడం మరియు ఉన్నత ప్రమాణాలను ప్రోత్సహించడం దీని యొక్క ముఖ్య లక్ష్యం ప్రజాస్వామ్యానికి పత్రిక స్వతంత్రం చాలా ముఖ్యమైన పత్రిక స్వేచ్ఛ అంటే ప్రజాస్వామ్యాన్ని పటిష్టంగా ఉంచుతుంది అదే పత్రిక స్వేచ్ఛనవంబర్ 16 నేడు జాతీయ పత్రిక దినోత్సవం. కోడి కూయకముందే జనాలను నిద్ర నుండి లేపేదే పత్రిక హాలం పట్టిన రైతన్నను చూస్తే పంట గుర్తుకొస్తుంది కలం పట్టిన విలేకరిని చూస్తే దర్పణం గుర్తుకొస్తుంది

పత్రిక లేనిదే ప్రపంచం మనుగడ లేదుచీకటి ప్రపంచాన్ని వెలుగులోకి తెచ్చేదే పత్రిక ప్రజాస్వామ్యంలో ఏకైక ఆయుధం పత్రిక ఆనాటి స్వాతంత్రం ఉద్యమం నుండి నేటి తెలంగాణ ఉద్య మానికి జీవం పోసి అంకురార్పణ చేసింది పత్రికప్రజాస్వామ్యంలో అవినీతిపై యుద్ధం చేసేదే పత్రిక గల్లీ నుండి ఢిల్లీ వరకు, సామాన్య డి నుండి దేశ రాష్ట్రపతి వరకు ప్రతినిత్యం చదువుతుంటారు వజ్రాల లాంటి అక్షరాల పేర్చి ప్రజాస్వామ్యంలో వెలుతురు కంటే వేగంగా వచ్చేదే పత్రికపత్రికలకు ఉన్న విలువ ప్రజాస్వామ్యంలో దేనికి లేదు పుట్టుకకైనా, చావు కైనా, సమరానికైనా, సాహిత్యానికైనా, రాజకీయానికైనా, రంగస్థలానికైన, సినిమాలకైనా, వ్యాపారాలకైన, ప్రజాస్వామ్యంలో గుర్తింపు రావాలంటే ఏకైక సాధనం పత్రిక ప్రజలను చైతన్య వంతులను చేయడమే పత్రిక లక్ష్యం. పత్రికా విలేకరులకు జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు


## ముదిరాజుల హక్కుల సాధన కోసం పోరాడాలి



పెద్దపల్లి టౌన్ నవంబర్ 15 అక్షరం న్యూస్

నవంబర్ 21న తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం మరియు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని గ్రామాలలో మత్స్య సహకార సంఘాల ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించాలని తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ కుల ఐక్యతను బలాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి చూపి మన హక్కుల సాధన కోసం పోరాడాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య కోరడం జరిగింది ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ మరియు పాంప్లెంట్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బల్ల సత్తయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముత్యాల రాజయ్య ఎక్స్ వైస్ ఎంపీపీ, భూతగడ్డ సంపత్ ఎక్స్ కౌన్సిలర్, గరిగంటి నరసింహారాజు జిల్లా అధ్యక్షులు ముదిరాజ్ అధ్యయన వేదిక వేదిక, నూనె పరమేశ్వర్ నగర అధ్యక్షులు, భూతగడ్డ శ్రీనివాస్ పెద్దపల్లి మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షులు, గుర్రాల లింగమూర్తి రాగినేడు, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు, కొలిపాక సదయ్య రాఘవపూర్ ముదిరాజ్ సంఘం, భూతగడ్డ అజయ్, దావెల్ల శ్రీనివాస్, జక్కుల చంద్రమౌళి భూతగడ్డ యాదగిరి ముదిరాజ్ సంఘం మచ్చ సహకార సంఘ కార్మికులు పాల్గొనడం జరిగింది

## సీనియర్ సిటిజన్ మడుపు రత్నాదేవికి ఘన "నివాళి"



•ఘన నివాళి అర్పించిన సీనియర్ సిటిజన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ

రాజన్న సిరిసిల్ల/జిల్లా స్టాపర్/ నవంబర్ 15 (అక్షరం న్యూస్):

సీనియర్ సిటిజెన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ కార్యవర్గ సభ్యురాలు కవి మడుపు రత్నాదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయము తెలిసిందే. శనివారం రోజున సిరిసిల్ల వస్త్ర వ్యాపార సంఘ భవనంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి సంయుక్తంగా ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు మడుపు రాజిరెడ్డి గారి భార్య మడుపు రత్నాదేవి అనారోగ్యంతో మృతి చెందారు. వారికి సీనియర్ సిటిజన్ జిల్లా శాఖ రెండు నిమిషాలు మౌనం పాటించి పూలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్ జిల్లా అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య మాట్లాడుతూ మడుపు రత్నాదేవి మృతి చెందడం మా సంఘానికి తీరని లోటని అన్నారు. సీనియర్ సిటిజన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిసాస అధ్యక్షులు డాక్టర్ జనపాల శంకరయ్య మాట్లాడుతూ అన్ని రంగాల్లో అనుభవం కలిగి ఉన్న కమ్యూనిస్టు నాయకుడు రాజిరెడ్డి భార్య కావడం వలన కష్టసుఖాలను ఎదుర్కొని కట్కూరి ఎల్లమ్మ మహత్యం 70 ఏటా ఏడుపదులు 80 ఏటా 8 పదులు అనే కవితా సంకల్పాన్ని వెలువరించిన కవయిత్రి కూడా ప్రతి సామాజిక అంశంలో నేనున్నానంటూ ముందుకు వచ్చి సేవలో పాల్గొని చక్కని ఆత్మీయ హృదయము కలిగిన వ్యక్తి రత్నాదేవి అని కొనియాడారు. ప్రధాన కార్యదర్శి కోడం నారాయణ మాట్లాడుతూ మడుపు రత్నాదేవి సేవలు మరిచి పోలే మన్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీ రామ రాజు గారు ఆత్మీయత కలిగిన వ్యక్తి ఆమె మాటల్లో కనిపించేది అన్నారు. కోశాధికారి దొంత దేవదాసు మాట్లాడుతూ సీనియర్ సిటిజనుల గుర్తింపుగా గంభీరంగా కనిపించే మహిళా మూర్తి అంటూ పూలతో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీ గాద మైసయ్య, ఏనుగుల ఎల్లయ్య ,సహాయ కార్యదర్శి విక్రుతి ముత్తయ్య గౌడ్, ఇరుకుల భాస్కర్, సీనియర్ సిటిజన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రైళ్ల కోసం వినతి పత్రం



ఇచ్చిన కలవేణి శ్రీనివాస్ ఓదెల /పెద్దపల్లి నవంబర్ 15

(అక్షరం న్యూస్) కొత్త రైళ్ల కోసం నార్త్ తెలంగాణ రైల్వే ఫోరం ఆధ్వర్యంలో పలు కొత్త రైళ్ల కోసం రైల్వే నిలయంలో డీజీఎం ఉదయ్ నాథ్ తో పాటు ఇతర ఉన్నతాధికారులకు వినతిపత్రం ఇచ్చినట్టు నార్త్ తెలంగాణ రైల్వే ఫోరం ప్రధాన కార్యదర్శి కలవరి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రధానంగా రైల్ నెంబర్ 17035/6 రైలుని చర్లపల్లి వరకు,12761/2 తిరుపతి కరీంనగర్ రైలు ని నిజామాబాద్ వరకు,పెద్దపల్లి మీదుగా కలకత్తా ,గౌహతి కి , ఆదిలాబాద్ నుండి తిరుపతి కి వయ మంచేరియల్ పెద్దపల్లి మీదుగా కొత్త రైళ్లు ప్రవేశ పెట్టాలని కోరినట్టు తెలిపారు. అలాగే ఓదెలలో 12771/2 సికింద్రాబాద్ రాయపూర్ రైలు నిలపాలని విన్నవించినట్టు తెలిపారని అన్నారు

## జూబ్లీహిల్స్ గెలుపుపై కాంగ్రెస్ నాయకుల సంబరాలు



ఓదెల పెద్దపల్లి నవంబర్ 15(అక్షరం న్యూస్)

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో శనివారం ఓదెల మండల హరిపురం గ్రామంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మరియు కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు.

పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్డుపైకి తరలివచ్చి బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య మాట్లాడుతూ జూబ్లీహిల్స్ గెలుపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని బలాన్నిచ్చిందని, ప్రజలు కాంగ్రెస్ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి ఈ విజయం నిదర్శనమన్నారు. ఈ విజయం భవిష్యత్తులో జరగబోయే స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్కు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందన్నారుపెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంటు విజయ రమణ రావు ఆదేశాల మేరకు సంబరాలు జరుపుకున్నారు...ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకలు అమ్ముల బిక్షపతి, గాజుల శివశంకర్, కాసారపు శ్రీనివాస్, అసరి ఎర్రయ్య, మకోటి రాజయ్య, అమ్ముల మల్లయ్య, మకోటి రాములు,అసరి కొమురయ్య, గుండేటి సాయిలు, బండి ఐలయ్య, గంట కొమురయ్య, పాలితం పోశమల్లు, గంట లక్సమయ్య తదితరులు పాల్గొన్నారు...

## మంత్రికి అభినందనలు తెలిపిన అల్లం సతీష్



ఓదెల పెద్దపల్లి నవంబర్ 15(అక్షరం న్యూస్)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించిన మంత్రి వివేక్ వెంకటస్వామి కి అభినందనలు తెలిపిన అల్లం సతీష్ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ఇన్చార్జి బాధ్యతలను మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి మూడు నెలలుగా తీసుకొని నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడంతో శనివారం హైదరాబాద్ మంత్రి నివాసంలో కలిసి పూల బొకే ఇచ్చి అభినందనలు తెలిపిన అల్లం సతీష్. ఈ సందర్భంగా అల్లం సతీష్ మాట్లాడుతూ ఉప ఎన్నికల సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి ఎనలేని కృషి చేసి ఓటర్లను ఒప్పించి భారీ మెజార్టీ సాధించాడని అదేవిధంగా మా ఓదెల మండల కేంద్రానికి. మంత్రి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరడం జరిగిందని దానికి తప్పకుండా సహకరిస్తానని తెలిపారని అల్లం సతీష్ అన్నారు

## కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ ను గెలిపించాయి గోపు నారాయణరెడ్డి



ఓదెల పెద్దపల్లి నవంబర్ 15(అక్షరం న్యూస్)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీ తో గెలవడంతో ఓదెల మండలంలోని కొలనూరు రైల్వే గేటు సమీపంలో. కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు ఈ సందర్భంగా మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే భారీ మెజార్టీ ఇచ్చాయని ఇకనైనా బిఆర్ఎస్ పార్టీ బుద్ధి తెచ్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ అవాకులు చెవాకులు పేలితే సహించేది లేదని అన్నారు ఎన్ని అడ్డంకులు ఏర్పడ్డ ఆటంకాలు సృష్టించిన నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడం చాలా సంతోషకరమైన విషయం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరి రవి గౌడ్ మాజీ సర్పంచ్ ఢిల్లీ శంకర్ జంగా అజయ్ యాదవ్ గోపి కుమార్ రెడ్డి గోపు తిరుపతిరెడ్డి. కాసారపు శ్రీనివాస్ గౌడ్ గోపు వెంకట్ రెడ్డి బండి అనిల్ ఒంటెల మోహన్ రెడ్డి దొడ్డే శంకర్ గోపి రవీందర్ రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## కమీషన్లకు కేరాఫ్‌గా నిలుస్తున్న కడియం

• మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబరు 15:

ప్రజా సంక్షేమాన్ని విస్మరించి.. కమీషన్ల కోసం కక్కుర్తి పడుతున్న స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిజ స్వరూపాన్ని ప్రజలు ఇప్పటికైనా గుర్తించి ఆయనకు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమీషన్ల కోసం అధికారులతో ఎక్కువ ఎస్టిమేషన్లు వేయించి కమీషన్లను దండుకోవడం తప్ప ఇప్పటి వరకు కడియం శ్రీహరి నియోజకవర్గానికి ఒరగబెట్టింది ఏమి లేదని ఎద్దేవ చేశారు. ఉప్పుగల్లు రిజర్వాయర్కు సంబంధించిన మెయిన్ కెనాల్స్ పనులకు రూ.470 కోట్లు అవసరముండగా, కడియం శ్రీహరి కమీషన్ల కోసం రూ.1100 కోట్ల ఎస్టిమేషన్ వేయించి..ఆ కాంట్రాక్టు పనులను ఆయన బినామీకి అప్పగించాడని ఆరోపించారు. కమీషన్లకు కేరాఫ్ గా నిలుస్తున్న కడియం..ఏమి తెలియని సుద్దపూస లెక్క..నేను నీతి, నిజాయితీగా వ్యవహరించే వ్యక్తినని గొప్పలు చెప్పుకోవడం

అంటే దెయ్యాలు.. వేదాలు వల్లించినట్లుందని ఆవేదన వ్యక్తం చేశారు. కడియంకు దమ్ముంటే రెండు సంవత్సరాలలో నియోజకవర్గానికి ఏం చేశావో చెప్పాలని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో కడియం శ్రీహరి అనుచరుల ఆగడాలు రోజురోజుకు మితిమిరి పోతున్నాయని, ఇటీవలే పశ్చిమ బెంగాల్ హైకోర్టులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేపై అనర్హత వేటు పడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కడియం అబద్దాలతో కాలం గడుపుతున్నాడు తప్ప ఆయన ఇప్పటి వరకు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని, రోబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ అఖండ విజయం సాధించడానికి కార్యకర్తలు కంకణబద్దులై పని చేసి, కడియం శ్రీహరికి కర్రు కాల్చి వాత పెట్టడానికి కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారుసమావేశంలో స్టేషన్ ఘనపూర్ నియోజవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జీ వై. కుమార్ గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, నాయకులు గూడ కిరణకుమార్, కొయ్యడ స్వామి, దుబ్బాక హరీష్, ముప్పిడి సాంబ, ఉడుగుల భాగ్యలక్ష్మి, ముక్క పరుశరాములు జీడికంటి శ్రీనివాస్, మహేందర్ రెడ్డి. నూనవత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## గోదావరిఖనిలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయం ప్రారంభం




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 15. పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఈ కాలంలో ప్రతి ఒక్కరికి జీవిత బీమా అవసరమని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సతీష్ అన్నారు. శనివారంగోదావరిఖని (ఎన్టిపిసి) లో డిజిఎం సతీష్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటివరకు 81 బ్రాంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జీవిత బీమా గురించి ప్రతి ఒక్కరికి వివరించి వారి నుండి పాలసీలు సేకరించే బాధ్యత మీపై ఉందని ఆయన అన్నారు. నేడు ఏ సమయాన ఏం జరుగునో ఎవరికి తెలియదు కాబట్టి ఆ కుటుంబాలకు జీవిత బీమా ఎంత అవసరమో వివరించి వారి నుండి పాలసీలు సేకరించాలని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి తమ విధిగా పాలసీలు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం వెంకటరాజం మల్లెత్తుల శ్రీనివాస్ బి ఎం తో పాటు డివో సాగర్ రావు ఎస్ ఓ లు గుజ్జుల రాజిరెడ్డి , జబ్బర్ ఖాన్ ,మల్లికార్జున్, ఎగ్జిక్యూటివ్స్ సాగర్, సతీష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎన్ టి పి సి ఐఎన్టియుసి నేత బాబర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గత 20 రోజులుగా ప్రచారం నిర్వహించిన ఐఎన్టీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్టిపిసి రామగుండంకు చెందిన బాబర్ సలీం పాష శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవడం పట్ల ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే 10 ఏళ్లలో కాంగ్రెస్ పరిపాలన ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో బాబర్ సలీం భాష జూబ్లీహిల్స్ లోని పలు ఏరియాలలో నిరంతరాయంగా 20 రోజుల పాటు ప్రచారం నిర్వహించారు.

# ఘనంగా మల్లన్న ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

ఓదెల పెద్దపల్లి నవంబర్ 15(అక్షరం న్యూస్)

సామూహిక సత్యనారాయణ వ్రతాలు ప్రముఖ ఓదెల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఉత్పన్న ఏకాదశి శనివారం ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య ఆధ్వర్యంలో రామాలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచారి మరియు నరసింహ చారి మంత్రోచ్ఛారణ మధ్య సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం. ఆచరించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చీకట్లమొండయ్య మాట్లాడుతూ ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలకు దాదాపు 1016 జంటలు వ్రతాలకు హాజరయ్యారు ఆలయ చరిత్రలోనే ఇలాంటి సత్యనారాయణ వ్రతం చేయడం ఇదే మొదటి సారి అని ఇలాంటి సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేయడం చాలా ఆనందంగా ఉందని ఇన్ని జంటలతో ఇలాంటి మంచి కార్యక్రమం చేయడం చాలా శుభ పరిణామం అని అన్నారు ఇలాంటి మరిన్ని కార్యక్రమం చేసి ఆలయానికి ఒక మంచి ఆదాయమే కాకుండా ఆలయ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఇలాంటి మంచి సామూహిక



సత్యనారాయణ వ్రతాన్ని పెట్టడం ఈ ఆలయంలో ఎంతో

సంతోషంగా ఉందని మేము మా కుటుంబ సమేతంగా వచ్చి ఈ సత్యనారాయణ వ్రతంలో కూర్చోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు ఇంకా అనేక కార్యక్రమాలు చేయాలని భక్తులను భగవంతుడికి అంకితం చేసే కార్యక్రమం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని భక్తులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఆలయ ఈవో బి సదయ్య అన్ని సౌకర్యాలు కల్పించారు కార్యక్రమంలో ఆలయ పాలకమండలి.చైర్మన్ చీకట్ల మొండయ్య మరియు ధర్మకర్తలు కట్కూరి సమ్మిరెడ్డి. తీర్థాల రాజారాం. ఉప్పల శ్రవణ్ కుమార్. తాళ్లపల్లి శ్రీనివాస్. సామల యామిని. కొండ శ్రీనివాస్. జిలక రవీందర్ తోపాటు మాజీ ఎంపీటీసీ బోడ కుంటి లక్ష్మీ చిన్నస్వామి అంకం రమేష్ మాజీ సర్పంచ్ సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ గౌడ్. కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సాయ గౌడ్ తో పాటు వివిధ తోపాటు స్థానిక నాయకులు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# 17న రామగుండం మంథనిలో పర్యటించనున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణ నవంబర్ 17వ తేదీ సోమవారం రామగుండం, మంథని పట్టణాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వారు మంథని పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను, రామగుండం పట్టణంలోని ఎస్సీ గురుకుల బాలికల హాస్టల్‌ను సందర్శించి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించనున్నారు.

పరిశ్రమల్లో పనిచేస్తున్న ఎస్సీ%-%ఎస్టీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, సామాజిక వర్గానికి సంబంధించిన ప్రజలపై జరిగిన అన్యాయాలు, భూ బాధితుల సమస్యలు, ఇతర అన్యాయాలు ఉన్నవారు తమ సమస్యలను నేరుగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందవచ్చని ప్రకటించారు.

కావున ఎస్సీ%-%ఎస్టీ వర్గానికి చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా టీఎంఆర్పీఎస్ అధ్యక్షుడు యాసర్ల రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నర్రా శాలపల్లి ఖాళీ స్థలంలో అమ్మవారి పురాతన విగ్రహం ప్రతిష్టాపన ఎన్ టి పి సి గుడి నిర్మించాలని డిమాండ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ సోలార్ ప్లాంట్ తవ్వకాలలో బయటపడిన అమ్మవారి పురాతన విగ్రహాన్ని శనివారం నర్శల్లపల్లి లోని కాళీ స్థలంలో ప్రతిష్ఠించారు. ఈ పురాతన అమ్మవారి విగ్రహాన్ని దర్శించడానికి హిందూ ఐక్యవేదిక నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రత్యేకంగా అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ౦ అమ్మవారికి శాశ్వతంగా గౌరవాన్వితమైన స్థలాన్ని కేటాయించాలని, అలాగే ఆలయ నిర్మాణానికి ఎన్టిపిసి యాజమాన్యం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన అన్ని వసతులు వెంటనే అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు రవికంటి వరప్రసాద్, రాకేష్, కుమార్, కంతాల సంతోష్ రెడ్డి, బుర్ర శంకర్ గౌడ్, వెంకటేష్, ప్రవీణ్, సాయి, హర్ష బుడిద హ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609